# నవభూమి హైదరాబాద్

03 అక్టోబర్,2024 గురువారం | పేజీలు:13

www.epaper.navabhoomi.in




## గణపతీ సచ్చిదానంద ఆశ్రమంలో ప్రార్థన మందిరాన్ని ప్రారంభించిన: సిఎం

**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ 2:( నవభూమి ప్రతినిధి)** దేవి శరన్నవరాత్రి మహోత్సవాల భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామిజి అవధూత ప్రార్థన మందిరాన్ని ప్రారంభిచిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎ సిఎం రేవంత్ రెడ్డి . ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ఐటీ మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు , కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

### మంత్రి శ్రీధర్‌బాబు హాజరు

కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ , టిపిసిసి ప్రధాన కార్యదర్శులు నర్సారెడ్డి భూపతిరెడ్డి , సొంటి రెడ్డి పున్న రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకులు, ఎస్సి ఎస్టీ సెల్ నాయకులు, ఎన్ఎస్ యుఐ, నాయకులు, ఐఎన్ టియుసి నాయకులు పాల్గొన్నారు.



## భౌరంపేట్‌లో బాలునిపై కుక్కదాడి

- తీవ్రంగా గాయపడిన బాలుడు,హాస్పిటల్‌కు తరలింపు
- దుండిగల్ మున్సిపాలిటీ కుక్కల భయం
- ఎపుడు ఏ గ్రామంలో కుక్కలు ఎవ్వరినీ కురుస్తాయ్ తెలియనంత పరిస్థితి
- కుక్కలు దాడిలో గాయపడి బాలున్ని పరామర్శించిన కమిషనర్

13

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 2:( నవభూమి ప్రతినిధి)** దుండిగల్ మున్సిపాలిటీ భౌరంపేట వార్డు పరిధిలో వీధి కుక్క బాబును కరవడం జరిగింది, దీంతో భయం పొడి పోతున్నా రు.. సమాచారం అందుకున్న వెంటనే మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ రావు స్పందించి బ్లూ కాస్ సొసైటీ వారిని పిలిపించి ఆ ఏరియాలో ఉన్నటువంటి అన్ని కుక్కలను దగ్గరుండి పట్టించడం జరిగింది, ఆ కుక్కలకు పిల్లలు పుట్టకుండా స్టెరైజేషన్ చేయటం, యాంటీ రేబిస్





## నారాయణ కాలేజీలో దారుణం

# ఇంటర్ విద్యార్థినిపై లైంగిక దాడి?

- ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన
- కళాశాల ముందు విద్యార్థి సంఘాల ఆందోళన

**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, అక్టోబర్ 2:** నారాయణ కాలేజీలో ఇంటర్ విద్యార్థినిపై లైంగిక దాడి జరిగింది. ఏసీ టెక్నీషియన్ ఆ మైనర్ బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అమ్మాయిని ఇంటికి పంపించిన కళాశాల యాజమాన్యం ఈ విషయాన్ని అత్యంత గోప్యంగా ఉంచారు. బుధవారం విద్యార్థి సంఘాల నాయకులు క్యాంపస్ ముందు ధర్నా చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. పూర్తి వివరాలిలా ఉన్నాయి. మాదాపూర్ లోని అయ్యప్ప సొసైటీలో గల నారాయణ విద్యా సంస్థలకు చెందిన సింధు క్యాంపస్ బాలికల హాస్టల్లో వరంగల్ ప్రాంతానికి చెందిన బాలిక ఇంటర్ ఎంపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతుంది. బాలిక అనారోగ్యంతో హాస్టల్ గదిలో విశ్రాంతి తీసుకుంటుండగా ఎసి రిపేర్ చేయడానికి టెక్నీషియన్ వచ్చాడు. ఆ సమయంలో ఒంటరిగా ఉన్న అమ్మాయికి తన మొబైల్ ఇచ్చి మభ్యపెట్టి అనంతరం లైంగిక దాడికి పాల్పడ్డట్టు తెలిసింది. విషయం తెలిసిన క్యాంపస్ సిబ్బంది ఏసీ టెక్నీషియన్ కు దేహశుద్ధి చేసి మళ్లీ కనబడవద్దని వెళ్లగొట్టినట్టు తెలిసింది. రెండు వారాల తర్వాత ఈ దారుణం బయటకు పొక్కడంతో పలు విద్యార్థి సంఘాల నాయకులు బుధవారం క్యాంపస్ ముందు ధర్నాకు దిగారు. యాజమాన్యం ఆందోళనకారులను బుజ్జగించే ప్రయత్నం చేశారు. తమ కాలేజీలో అలాంటి సంఘటన ఏమీ జరగలేదని యాజమాన్యం బుకాయించింది.

### కాలేజీ క్యాంపస్‌ను మూసివేయాలి:

**విద్యార్థి సంఘాల నాయకుల డిమాండ్**

మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డ ఏసీ టెక్నీషియన్ ను కఠినంగా శిక్షించి బాధితురాలికి న్యాయం చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఇంటర్మీడియట్ బోర్డు నుండి ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా నిర్వహిస్తున్న నారాయణ కళాశాల సింధు క్యాంపస్ ను మూసివేయాలని నినాదాలు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంత్రిగా ఉన్న నారాయణ తమ కళాశాలల్లో నాలుగు లక్షల వరకు అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్నారని, అనుమతి లేకుండా బ్రాంచీలు నడుపుతున్నారని ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి కార్పొరేట్ కళాశాలల దుర్మార్గాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోకుంటే తమ ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.



# డిజిటల్ మీడియాను గుర్తించాలి

## ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) డిమాండ్



**హైదరాబాద్; అక్టోబర్ 2, నవభూమి ప్రతినిధి:** దేశవ్యాప్తంగా డిజిటల్ మీడియా విస్తరించిన నేపథ్యంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ మీడియా రంగాన్ని వెంటనే గుర్తించాలని ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) డిమాండ్ చేసింది. ఉత్తర ప్రదేశ్ లోని మథుర(బృందావన్)లో గల బ్రిందా ఆనందం రిసార్ట్స్ కాన్ఫరెన్స్ హాలులో జరిగిన మూడు రోజుల జాతీయ కౌన్సిల్ సమావేశాలలో దేశవ్యాప్తంగా జర్నలిస్టుల, మీడియా రంగ సమస్యలపై సుదీర్ఘ చర్చ జరిపి పలు తీర్మానాలు చేశారు. సమావేశాల్లో ఆమోదించిన పలు తీర్మానాలను ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం, నేషనల్ వర్కింగ్ కమిటీ సభ్యుడు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య బుధవారం నాడిక్కడ మీడియాకు వెల్లడించారు. డిజిటల్ మీడియాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి అందులో పనిచేస్తున్న పాత్రికేయులకు అక్రెడిటేషన్ కార్డులు,ఇతర సదుపాయాలు ఇవ్వాలని జాతీయ కౌన్సిల్ సమావేశం విజ్ఞప్తి చేసింది. డిజిటల్, శాటిలైట్, యూట్యూబ్ చానళ్ళు మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని, అదే సమయంలో హింస, విద్వేషం, అశ్లీలత, పిల్లలపై జరిగే అమానవీయ సంఘటనలు వంటి వార్తలను ప్రసారం చేయకుండా స్వీయ నియంత్రణ పాటించాలని సమావేశం సూచించింది. డిజిటల్ వినియోగదారుల హక్కులు, సమస్యలు, ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సోషల్ మీడియా, వీడియో ఆధారిత మల్టీ మీడియా, కంప్యూటర్ జనరేటెడ్ న్యూస్ వెబ్ సైట్లు, న్యూస్ యాప్ లలో పనిచేస్తున్న జర్నలిస్టులందరినీ ప్రభుత్వాలు గుర్తించాలని జాతీయ కౌన్సిల్ సమావేశాలు విజ్ఞప్తి చేశాయి. డిజిటల్ మీడియా వివిధ అంశాలపై ప్రశ్నించడం, మాట్లాడడం, రాయడం కొనసాగిస్తూనే ఉండాలని సమావేశం విజ్ఞప్తి చేసింది. జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చే గుర్తింపు కార్డులు రాజ్యాంగం కల్పించిన హక్కుగా ఉండాలని, ప్రభుత్వ కార్యకలాపాలు సేకరించి ప్రజలకు అందించేందుకు తోడ్పడాలని సమావేశం సూచించినట్లు వారు తెలిపారు. మీడియా స్వతంత్ర, నిష్పాక్షిక, సాహసపూర్వక వ్యవస్థగా కొనసాగుతూ, ప్రజల ప్రతీ శబ్దాన్ని వినిపించేలా కృషి చేయాలని సమావేశం విజ్ఞప్తి చేసింది. కేరళ,తమిళనాడు,ఉత్తర ప్రదేశ్,ఢిల్లీ రాష్ట్రాలు ఆన్ లైన్ జర్నలిస్టులకు గుర్తింపు ఇవ్వడం, జర్నలిస్టులకు అధికారిక ప్రెస్ అక్రెడిటేషన్, సమావేశాల్లోకి ప్రవేశం వంటి సదుపాయాలు కల్పించడాన్ని జాతీయ కౌన్సిల్ సమావేశాలు స్వాగతిస్తూ, దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో ఈ సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థానంలో మీడియా కౌన్సిల్ ఆఫ్ ఇండియా ను ఏర్పాటు చేసి, డిజిటల్, వెబ్ మీడియా జర్నలిస్టులను ఇందులో చేర్చాలని డిమాండ్ చేస్తూ సమావేశం తీర్మానించింది. ప్రభుత్వాలు పాత్రికేయులను నియంత్రించే అంశంపై సమావేశాల్లో సుదీర్ఘ చర్చ జరిగింది. అదేవిధంగా జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం, జాతీయ పెన్షన్ విధానం తీసుకురావాలని సమావేశం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షులు కే.విక్రమ్ రావు అధ్యక్షతన మూడు రోజుల పాటు ఉత్సాహభరితంగా జరిగిన ఈ సమావేశాలను కేరళ రాష్ట్ర గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్ ప్రారంభించగా ముగింపు సమావేశాల్లో హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, యూపీ రాష్ట్ర మంత్రి ధారాసింగ్ చౌహాన్ పాల్గొని ప్రసంగించారు. దేశవ్యాపంగా దాదాపు ఐదు వందల మందికి పైగా జర్నలిస్ట ప్రతినిధులు హాజరైన ఈ సమావేశాలలో ఐఎఫ్ డబ్ల్యూజే సెక్రటరీ జనరల్ విపిన్ దులియా, ఉపాధ్యక్షులు మోహన్ కుమార్, కార్యదర్శులు నమ్రత బోరా, సంతోష్ చతుర్వేది, పులిపలుపుల ఆనందం, కే.శాంతకుమారి, కే.విశ్వదేవ్ రావు, కోశాధికారి రజత్ కే మిశ్రా, నేషనల్ కాన్ఫడరేషన్ ఆఫ్ న్యూస్ పేపర్స్ అండ్ న్యూస్ ఏజెన్సీస్,పీజీఐ ఎంప్లాయిస్ యూనియన్స్ అధ్యక్షుడు డాక్టర్ ఇందుకాంత్ దీక్షిత్, సెక్రటరీ జనరల్ బలరామ్ యాదవ్ తదితరులు ప్రసంగించారు.

## తెలంగాణ భవన్‌లో మహాత్మాగాంధీ,లాల్ బహదూర్ శాస్త్రిలకు ఘన నివాళి



**హైదరాబాద్; అక్టోబర్ 2, నవభూమి ప్రతినిధి:** కేటీఆర్ తో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు,మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, జగదీష్ రెడ్డి, మహమూద్ అలీ, శాసనమండలిలో పార్టీ నాయకులు, సిరికొండ మధుసూదనాచారి,ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేష్, మాగంటి గోపీనాథ్ తదితర ప్రముఖులతో కలిసి మహాత్మాగాంధీ,లాల్ బహదూర్ శాస్త్రిలకు ఘనంగా నివాళులర్పించారు.జాతిపిత మహాత్మాగాంధీ, స్వర్గీయ మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రిల జయంతుల సందర్భంగా తెలంగాణ భవన్ లో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీ రవిచంద్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కే.టీ.రామారావు తదితర నాయకులతో కలిసి దివంగత ప్రముఖుల చిత్రపటాలకు పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించారుఅలాగే, మాజీ ఎంపీ మాలోతు కవిత, మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, పుట్టా మధుకర్,పెద్ది సుదర్శన్ రెడ్డి భాస్కరరావు,బీఆర్ఎస్ నాయకులు దేవీప్రసాద్ రావు, గజ్జెల నగేష్,ఆర్వీ మహేందర్,మన్నె గోవర్ధన్ రెడ్డి తదితరులు మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రిల చిత్రపటాలకు పూలుజల్లి నివాళు లర్పించారు.

## బతుకమ్మ సంబురాలు





**హైదరాబాద్; అక్టోబర్ 2, నవభూమి ప్రతినిధి:** నేటి నుండి తొమ్మిది రోజుల పాటు ఆడపడుచులందరూ ఎంతో సంబురంగా జరుపుకునే బతుకమ్మ పండగ తెలంగాణ ప్రజలకు ఎంతో ప్రత్యేకమైనది.ప్రకృతిని ఆరాధిస్తూ.. తీరొక్క పువ్వులను దేవతా స్వరూపంగా భావించి పూజించే ఏకైక పండుగ మన బతుకమ్మ. తెలంగాణ సంస్కృతికి చిహ్నం, అస్తిత్వానికి ప్రతిరూపం మన బతుకమ్మ. సమైక్య పాలనలో ఆదరణకు నోచుకోని మన బతుకమ్మ పండుగ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక బీఆర్ఎస్ పాలనలో రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందింది.ఆటపాటలతో, ఆనందోత్సాహాల మధ్య తెలంగాణ ఆడబిడ్డలందరూ బతుకమ్మ పండుగ జరుపుకోవాలని కోరుతూ...ఎంగిలిపూల బతుకమ్మ శుభాకాంక్షలు

## శ్రీలక్ష్మీనారాయణ స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మ గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలు







**ఖైరతాబాద్; అక్టోబర్ 2 (నవభూమి ప్రతినిధి):** శ్రీ లక్ష్మీనారాయణ స్వచ్ఛంద సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మణి మణి ఆనంద్ కుమార్ మరియు కుటుంబ సభ్యుల సమక్షంలో మహాత్మ గాంధి మరియు లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగింది ఈ సందర్భంగా డాక్టర్ మణి మణి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ భారత దేశ ప్రజల అందరికి స్వాతంత్ర సమర యోదులు మహాత్మా గాంధి మరియు లాల్ బహదూర్ శాస్త్రి జయంతి ఉత్సవాల సందర్భంగా వారికి శుభాకాంక్షల తో ఘనంగా జయంతి వేడుకలను జరుపుకోవడం జరిగింది అందరు కూడా మహాత్మా గాంధీ జి మరియు లాల్ బహదూర్ శాస్త్రి ల వారి ఆశయ సాధన కై కృషి చెయ్యాలని అందరు కూడా వారి అడుగు జాడలో నడువాలని మహాత్ములు చెదిరిపోరు వారు మన హృదయాల్లో ఎప్పటికీ నిలిచ ఉంటారు ఆ భారతమాత గర్వించదగిన పుత్రుల జయంతి నేడు జరుపుకోవడం అందరు గర్వించదగిన రోజు అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మణి మణి కవిత మణి పల్లవి మణి సిరివలి మణి మణి హరిచరణ్ చిన్నారులు మహాన్నతి సమి హ్యాపీ పాల్గొన్నారు

## గాంధీ విగ్రహానికి పుష్పాంజలి ఘటించిన సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి డాక్టర్ కోట నీలిమ



**ఖైరతాబాద్ అక్టోబరు 2 (నవభూమి ప్రతినిధి):** ఈశ్వర్ అల్లా ఒకరే అన్న మహానుభావుడు మహాత్మా గాంధీ – డాక్టర్ కోట నీలిమఈశ్వర్ అల్లా ఒకరే అని ప్రపంచానికి చాటి చెప్పిన మహానుభావుడు మహాత్మా గాంధీ అని సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి డాక్టర్ కోట నీలిమ అన్నారు. మహాత్మా గాంధీ 155వ జయంతి సందర్భంగా సికింద్రాబాద్ ఎంజి రోడ్ లో గల గాంధీ విగ్రహానికి పుష్పాంజలి ఘటించిన అనంతరం నీలిమ మాట్లాడుతూ.చీకట్లో అంధకారంలో బతుకుతున్న ప్రజలను ఏకతాటిపైకి తెచ్చి, అహింస మార్గం ద్వారా దేశానికి స్వతంత్రం సాధించిన మహానుభావుడు మహాత్మా గాంధీ అన్నారు. మహిళలు, దళితులు, పీడిత వర్గాల ప్రజలకు వాయిస్ ఇచ్చిన వారు, ప్రపంచానికి శాంతి, అహింస మార్గం ద్వారా ఏదైనా సాధించవచ్చని చూపిన వ్యక్తి గాంధీ అన్నారు. ప్రపంచంలో సత్యం గురించి చర్చ వచ్చినప్పుడు మొట్టమొదటిగా వినిపించే పేరు మహాత్మా గాంధీ అన్నారు. మహాత్మా గాంధీ చూపిన మార్గంలో నడిచే ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు ఇది ఓ ప్రత్యేకమైన రోజని ప్రతి ఒక్కరికి గాంధీజీ జయంతి సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు

# సీఎం కప్ 2024 నిర్వహించాలని సన్నాహాలు

**హైదరాబాద్, అక్టోబర్ 2, నవభూమి ప్రతినిధి:** గ్రామీణ క్రీడలను ప్రోత్సహించే లక్ష్యంతో పల్లెల నుండి క్రీడా ప్రతిమను గుర్తించి స్థాయి చాంపియన్గా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా లిసీఎం కప్ 20 24లి నిర్వహించాలని సన్నాహాలు చేస్తోంది. దశాబ్ది కాలం నుండి క్రీడాకారులకు యువతకు ఎటువంటి ప్రోత్సాహం లేక నిర్వీర్యమై నీరుగారిపోయిన సందర్భంలో... అన్ని రంగాల మాదిరిగానే క్రీడారంగంలో సమూల మార్పు కోసం కృషి చేస్తుంది గౌరవ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం. పల్లె పల్లెలో క్రీడా సంస్కృతి వెల్లివిరియాలని, పల్లెల్లో ఉన్న ప్రతిభావంతమైన క్రీడాకారులను గుర్తించి వారిని ప్రపంచ ఛాంపియన్లుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో అంచలంచలుగా మారుమూల గ్రామాల నుండి క్రీడా ప్రతిభను వెలికి తీసే ఉద్దేశంతో తెలంగాణ స్పోర్ట్స్ పార్టీ వివిధ కార్యక్రమాలకు రూపకల్పన చేస్తోంది అందులో భాగంగానే ఈ సీఎం కప్ 20 24 నిర్వహణకు శ్రీకారం చుట్టింది. గ్రామీణ స్థాయి మండల స్థాయి జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి వివిధ క్రీడాంశాల్లో ఈ పోటీలు నిర్వహించబోతున్నాం ఏదో మొక్కుబడిగా సీఎం కప్ నిర్వహించకుండా, గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను గుర్తించి వారికి తగిన ప్రోత్సాహం అందజేస్తాం క్రీడాకారులకు స్ఫూర్తిని కలిగించాలని లిటార్చ్ రిలేలి ను 33 జిల్లాల్లో క్రీడాజ్యోతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. రేపు మధ్యాహ్నం నాలుగు గంటలకు ఎల్బీ స్టేడియం టెన్నిస్ కాంప్లెక్స్ లో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా ఈ టార్చ్ రిలే ను ప్రారంభిస్తున్నాం. ఈ సందర్భంగా దీనికి సంబంధించిన లిలోగో మస్కట్లి ను గౌరవ ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు. అదేవిధంగా 2023 గోవాలో జరిగిన జాతీయ క్రీడల్లో విజేతలైన తెలంగాణ క్రీడాకారులకు నగదు పురస్కారాలు అందజేస్తున్నాము. గౌరవ ముఖ్యమంత్రి చేతుల మీదుగా టార్చ్ రిలే ప్రారంభమైన తర్వాత హైదరాబాద్ నగరం పలు ప్రాంతాల నుండి రేపు సాయంత్రానికి వికారాబాద్ జిల్లాకు చేరుకుంటుంది. ఆ తదుపరి దాదాపు 16 రోజులపాటు 33 జిల్లాలను కవర్ చేస్తూ హైదరాబాద్ కు చేరుకుంటుంది. ఈ కార్యక్రమం పల్లె పల్లెలో గ్రామీణ యువ క్రీడా ప్రతిభకు ఒక కొత్త ఉత్సాహాన్ని ఇచ్చే విధంగా కొనసాగుతుంది. ఇందులో ఆయా జిల్లాలకు సంబంధించిన క్రీడాకారులు పీఈటీలు క్రీడా సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొంటారు జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు వివిధ శాఖలసహకారంతో,జిల్లా యువజన క్రీడాభివృద్ధి శాఖ సమన్వయంతో క్రీడాకారుల యువత భాగస్వామ్యంతో ఈ టార్చ్ రిలే కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసాము. గ్రామీణ క్రీడాకారుల కోసం రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఒక యజ్ఞం లా చేస్తున్న ఈ కార్యక్రమానికి సంపూర్ణ మద్దతు ఇవ్వవలసిందిగా అందరిని కోరుకుంటున్నాం.

# స్థానికత ఇవ్వాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్





**హైదరాబాద్, అక్టోబర్ 2, నవభూమి ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం317 జీవో ప్రకారం మాకు స్థానికత ఇవ్వాలని పాలు పలు ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి ప్రభుత్వం సబ్ కమిటీ వేసి సంవత్సరం కావస్తున్న మా సమస్యలు అలాగే ఉన్నాయని తక్షణమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 317 జీవోపై ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని పలుఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నాయి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపాధ్యాయ సంఘాలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటారని మాకు నమ్మకం ఉందని




ఉపాధ్యాయురాలు కోరారు కొన్ని నెలలుగా వేసిన సబ్ కమిటీ కాల యాపనచేస్తున్నారా తప్ప మా సమస్యలను పరిష్కరించడం లేదని పలువురు ఆరోపించారు మా సమస్యను ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిష్కరించాలని గాంధీభవన్ ముట్టడించిన ఉపాధ్యాయ సంఘాల నేతలు డిమాండ్ చేశారు మేము స్థానికత కోల్పోయి వేరే జిల్లా పనిచేస్తున్నామని మాకంటే జూనియర్లుగా వచ్చిన వారికి స్థానికత ఉంటుందని, మా జీవో విషయంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని వారు ప్రశ్నించారు మాకు న్యాయం మా కంటే జూనియర్లకు ఒక న్యాయమా అని వారు ప్రశ్నించారు తక్షణమే ముఖ్యమంత్రి చర్య తీసుకుని 317 జీవోపై చర్య తీసుకోవాలని వారు కోరారు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పాత జీవోలో ఉన్నదని యధావిధిగా అమలు చేయాలని వారు కోరారు 317 జీవో పై స్పష్టమైన ప్రభుత్వ వైఖరి ప్రకటించాలని వారు కోరారు సాయంత్రం వరకు గాంధీభవన్ ముందు కూర్చోబెట్టి వారిని అరెస్ట్ చేసి వానికి ఇచ్చి తర్వాత వారిని నుంచి ఎవరు ఇండ్లకు వారు వెళ్లిపోవాలని పోలీసులు ధర్నా చేస్తున్న ఉద్యోగ సంఘాలను కోరారు దీంతో గొడవ జరగకుండా సద్దుమణి పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు ఉద్యోగ సంఘాలు ఎప్పుడు తిప్పుతూ వస్తుందని హాస్టల్ ఎదురు చూసి ఇంటి తిరిగిపోతున్నాడు వెళ్లారు

# ఘనంగా 155వ గాంధీ జయంతి




**ఎల్బీనగర్ నవ భూమి ప్రతినిధి:** వనస్థలిపురం కాంప్లెక్స్ ఆవరణలో లయన్స్ క్లబ్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి ఉత్సవాలు వైభవోపేతంగా నిర్వహణ అధ్యక్షులు విట్ట దూరయ్య మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించే వరకు విశ్రమించకుండా మితవాదిగా ఉద్యమం సాగించిన గొప్ప మహనీయుడు మహాత్మా గాంధీ రాజకీయ పదవులు స్వీకరించకుండా ఉద్యమ స్ఫూర్తియే నాకు ప్రధానం అన్నాడు అందుకే జాతిపితగా మహాత్మా గాంధీని కొనియాడుతాము అచ్యుతరావు మాట్లాడుతూ లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి ఇదే రోజు అతను గొప్ప నాయకుడు బ్రిటిష్ వారిని ఎదిరించి దేశ స్వాతంత్రం కోసం ఎన్నో సత్యాగ్రహాలు చేసినాడు మనందరం ఐకమత్యంతో ఉండి ముందు ముందు ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేసుకోగలుగుతాము అని కొనియాడారు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు బ్లాంకెట్స్ పంపిణీ చేశాము ఇక్కడి షాపులు హోటల్ వారికి డస్ట్ పిన్ పండ్లు పంపిణీ చేశాము ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ విట్టదూరయ్య సెక్రటరీ నందకిషోర్ ట్రెజరర్ మల్లికార్జున రావు జాయింట్ సెక్రెటరీ రామారావు డైరెక్టర్ శ్రీనివాసరావు సాయి మోహన్ జి నరసింహులు గుప్త శివ నాగేశ్వరరావు అచ్యుత రావు శ్యాంసుందర్రావు సతీష్ నవీన్ ఇక్కడి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## జాతిపిత మోహనదాస్ కరంచంద్ గాంధీ,లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు




**ఖైరతాబాద్, అక్టోబరు 2( నవభూమి ప్రతినిధి):** జాతిపిత మోహనదాస్ కరంచంద్ గాంధీ (బాపూజీ) మరియు లాల్ బహదూర్ శాస్త్రి గారి పుట్టినరోజు వేడుకలు టి.ఎన్.జి.ఓస్. యూనియన్, హైదరాబాద్ జిల్లా గృహకల్ప కార్యాలయంలో ఈరోజు కేంద్ర సంఘ ప్రధాన కార్యదర్శి డా.ఎస్.ఎం. హుస్సేని (ముజీబ్) చిత్రపటానికి పూలమాలతో శ్రద్ధాంజలి ఘటించారు. బాపూజీ చూపిన అహింస బాటలో భారతదేశం అన్నిరంగంలో ముందుకు దూసుకెళ్తుందని, జీవితంలో అహింసా మార్గం ఒకటే విజయకేతనముచూపిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి విక్రమ్ కుమార్,సభ్యులు బాలరాజు, కే.ఆర్.రాజకుమార్, ఉమర్ ఖాన్, కుర్రాడి శ్రీనివాస్, వైదిక శాస్త్ర, నరేష్ కుమార్, ఖాలీద్ అహ్మద్, ముహమ్మద్ జహంగీర్ అలీ, ముహమ్మద్ వహీద్ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీజి 155 వ జయంతి వేడుకలు

### గాంధీ చూపిన బాట శాంతి సమగ్రత

### మహాత్మాగాంధీ చూపిన శాంతి బాటలో పయనిస్తే దేశాభివృద్ధి సాధ్యం- నగేష్ ముదిరాజ్





**వనస్థలిపురం నవభూమి ప్రతినిధి :** బుధవారం రోజున ముషీరాబాద్ డివిజన్, గాంధీ నగర్ లోని గాంధీ హాస్పిటల్ నందు మహాత్మా గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగేష్ ముదిరాజ్ ఈ సందర్భంగా నాగేష్ ముదిరాజ్ మాట్లాడుతూ సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడే యావత్ భారతజాతికి స్వేచ్ఛ స్వతంత్రాలు అందించిన మన జాతిపిత మహాత్మా గాంధీ ఆ మహనీయుని స్మరించుకుంటూ 155 వ జయంతి వేడుకల్లో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ బిఆర్ఎస్ నాయకులు బిక్షపతి మరియు మహాత్మా గాంధీ స్టాచ్యూ కమిటీ మెంబర్స్ తదితరులు పాల్గొనడం జరిగింది

# రైతుల గురించి మాట్లాడే అర్హత బీజేపీకి లేదు: మాజీ ఎంఎల్ఏ జగ్గారెడ్డి




**ఖైరతాబాద్, అక్టోబర్ 2 (నవభూమి ప్రతినిధి):**గాంధీ భవన్ లో జరిగిన మీడియా సమావేశంలోమాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి మాట్లాడుతూ బీజేపీ రైతు దీక్ష చేసే అర్హత లేదు అని అన్నారు, కాంగ్రెస్ రైతులకు ఇచ్చిన హామీలు ఇచ్చింది.. అధికారంలోకి వచ్చాక అమలు చేస్తామని చెప్పడం జరిగింది.అందులో భాగంగా రైతులకు 2లక్షల రుణమాఫీ 18 వేల కోట్లు మాజీ చేశాం.ఇంకా 12 వేల కోట్లు మాఫీ కావాలి.డేటా సరిగ్గా లేకపోవడం తో మిగిలిన రుణమాఫీ చేయలేక పోయాం.రాష్ట్రాన్ని ఆర్థిక ఇబ్బందుల్లో కేసిఆర్ వదిలి వెళ్లారు.తెలంగాణ బీజేపీ కి పట్టు లేదు.కాబట్టి ఉనికి కోసం బీజేపీ రైతు దీక్ష తో ప్రయత్నాలు చేసింది.రైతుల గురించి మాట్లాడే అర్హత బీజేపీ కి లేదు.ప్రధాని మోడీ ప్రతి పేద వాడి అకౌంట్ లో2లక్షలువేస్తాఅన్నారు.పదేళ్లు ప్రధాని గా ఉండి ఎందుకు చేయలేదు.సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు..చేయలేదు.రైతుల ఆదాయం డబుల్ చేస్తాం అన్నారు చేశారారైతు నల్ల చట్టాలు తెచ్చింది మీరు కదారైతుల మీదకు వెహికల్ తో చంపింది మీరు కదా.. ఎప్పుడు ఎందుకు బీజేపీ రాష్ట్ర నాయకులు మాట్లాడలేదు.మన్మోహన్ సింగ్ హాయంలో బంగారం ధర 28వేలు ఉంటే.. మోడీ వచ్చాక లక్ష కు చేరింది.తెలంగాణ మహిళలు ఎందుకు బీజేపీకివేశారోఅర్థం కావడంలేదుగ్యాస్సిలిండర్,పెట్రోల్,డీజిల్ ధరలు పెరిగింది.ధరలు పెరిగిన ప్రజలు ఓట్లు వేసి 8 సీట్లు ఇచ్చేసరికి.. బీజేపీ ఎంపీ ఎమ్మెల్యేలకు కళ్ళు నెత్తికి ఎక్కయి.ప్రజల మధ్యలో కాంగ్రెస్ నేతలు ఉంటారు.బీజేపీ నేతలు నటిస్తున్నారుడ్రామా ఆర్టిస్టులుతెలంగాణ రైతులకు మా విజ్ఞప్తి రేవంత్ సర్కార్ చేసే ప్రయత్నాలకు అండగా ఉండండికొండ సురేఖ ను రెచ్చగొట్టికేసిఆర్,కేటీఆర్లువిమర్శలుచేయించుకుంటున్నారు.టీఆర్ఎస్ సోషల్ మీడియా కొండ సురేఖ మీద రాంగ్ వే లో రాతలు రాసింది.సోషల్ మీడియా ను మందలించాల్సిన పెద్దరికం కేటీఆర్ తీసుకునేది ఉండేకొండ సురేఖ ఆవేదనదుఃఖం తో ఉంది.ఆమె ఫైర్ బ్రాండ్ ఆమెను ఎందుకు రెచ్చగొట్టారు.వ్యక్తిగా జీవితంలోకి వెళ్లి విమర్శలు చేసుకోవడం పద్ధతి కాదు.కేసిఆర్,కేటీఆర్,హరీష్ రావు లకు దండలు వేసిన వాళ్ళందరినీ అలానే అనుకుంటారా..దండలు వేయడం తప్పకాంగ్రెస్ ఎప్పుడైనా అలా చేసింది.ఆ జ్ఞానం బీ ఆర్ ఎస్ కి లేదాకేటీఆర్ భార్యకి ఎవరైనా దండలు వేస్తే అలాగే అనుకుంటారా.రాజకీయ పరిపూర్ణత లేని నాయకుడిగా వాక్యాలు కేటీఆర్ చేస్తున్నాడు.కొండ సురేఖ ను అవమాన పరిచి విమర్శించే అవకాశం మీరే ఇచ్చారుకదాకొండసురేఖకుక్షమాపణలుచెప్పి..ఇప్పటికైనా ఈ వివాదం బీ ఆర్ ఎస్ ఆపాలిదేశ ప్రజలకు రాహుల్ గాంధీ కుటుంబం గురించి తెలుసు.దేశాన్ని 52 ఏళ్ల పాటు రాహుల్ గాంధీ కుటుంబం పాలించింది.మీ మాదిరి రాహుల్ గాంధీ కుటుంబం అని భావించకండి.గాంధీ కుటుంబం మీద పగా పట్టిన మోడీ.సభ్యత్వం రద్దు చేసి..ఆయన ఉండే బంగ్లా ఖాళీ చేయించారు.రాహుల్గాంధీచరిత్రతెలుసుకోఎందుకునోరుపారేసుకున్నవ్ కేటీఆర్ నెహ్రూ పుట్టిన ఆనంద్ భవన్ ను కూడా దేశానికి రాసిచ్చారు.రాహుల్ గాంధీ చెబితేనే..సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చింది.మీరు మంత్రులు.కేసిఆర్ సీఎం అయ్యాడు.మూసీ సుందరీకరణ డబ్బుతో రాహుల్ గాంధీ బతుకుతడా ఏం అయిన అర్థం ఉందా.కేసిఆర్ ఫీల్డ్ వర్కర్, ఫీల్డ్ లీడర్ కేటీఆర్ ఫీల్డ్ వర్కర్స్.కేసిఆర్ దగ్గర ట్రైనింగ్ తీసుకో కేటీఆర్.దేశ ప్రజలకు రాహుల్ గాంధీ కుటుంబం గురించి తెలుసు..దేశాన్ని 52 ఏళ్ల పాటు రాహుల్ గాంధీ కుటుంబం పాలించింది.మీ మాదిరి రాహుల్ గాంధీ కుటుంబం అని భావించకండి.గాంధీ కుటుంబం మీద పగా పట్టిన మోడీ.. సభ్యత్వం రద్దు చేసి..ఆయన ఉండే బంగ్లా ఖాళీ చేయించారు.రాహుల్ గాంధీ చరిత్ర తెలుసుకోఎందుకు నోరు పారేసుకున్నవ్ కేటీఆర్రాహుల్ గాంధీచెబితేనే.. సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చింది.మీరు మంత్రులు.కేసిఆర్ సీఎం అయ్యాడు.మూసీ సుందరీకరణ డబ్బుతో రాహుల్ గాంధీ బతుకుతడా ఏం అయిన అర్థం ఉందా.కేసిఆర్ ఫీల్డ్ వర్కర్, ఫీల్డ్ లీడర్.. కానీ కేటీఆర్ ఫీల్డ్ వర్కర్స్.కేసిఆర్ దగ్గర ట్రైనింగ్ తీసుకో కేటీఆర్.సీఎం హైడ్రా విషయంలో అచి తిచి వ్యవహరిస్తున్నారు.సిఎం ఔటర్ లోపు హైడ్రా అని చెప్పారు..కానీ సంగారెడ్డి లు హైడ్రా ఆపరేషన్ చేసే ముందు నా నోటీస్ కితీసుకురండి అని చెప్పాను. ప్రభుత్వ అధికారులు కొందరు బీ ఆర్ ఎస్ నేతల సోపాతి ఇంకా విడవడం లేదుఅలాంటి వారు అత్యుత్సాహం చూపవద్దు.. మా ప్రభుత్వానికి చెడ్డపేరు తేకండి అని చెప్పాను.ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ మంచి సిన్సియర్ ఆఫీసర్, లీడర్ కాదు.. ఆయన మాటలు సిరియస్ గా తీసుకోవద్దు అని అన్నారు

# గాంధీ చూపిన బాట శాంతి సమగ్రత- గాంధీ నాయక్

- ఘనంగా మహాత్మా గాంధీజి 155 వ జయంతి వేడుకలు
- ప్రజలకు స్వాతంత్ర్యంగా జీవించే హక్కును ప్రాసధించిన సమరయోధుడు





**వనస్థలిపురం నవభూమి ప్రతినిధి :**బుధవారం రోజున ఎల్బీనగర్ నియోజకవర్గంలోని నాగోల్ చౌరస్తాలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన టీపీసీసీ రాష్ట్ర ఆదివాసి గిరిజన వైస్ చైర్మన్ కే గాంధీ నాయక్ ఈ సందర్భంగా గాంధీ నాయక్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు బ్రిటిష్ వారి నుండి భారతదేశ ప్రజలు విముక్తి , ప్రజలకు స్వాతంత్ర్యం గా జీవించే హక్కును ప్రాసధించిన సమరయోధుడు సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడే యావత్ భారతజాతికి స్వేచ్ఛ స్వతంత్రాలు అందించిన మన జాతిపిత మహాత్మా గాంధీ ఆ మహనీయుని స్మరించుకుంటూ 155 వ జయంతి వేడుకల్లో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు లోకేష్ రెడ్డి, నాగోల్ డివిజన్ నాయకులు తిరుపతి నాయక్, సురేష్ నాయక్, చందు నాయక్, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శిశంకర్ నాయక్, ప్రకాష్ రాథోడ్ నాయక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాములు నాయక్,బద్రు నాయక్, వీరన్న నాయక్,తదితరులు పాల్గొనడం జరిగింది.

# 3 నుండి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని చెరువుల్లో చేప పిల్లల పంపిణీ

## మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి



**ఖైరతాబాద్, అక్టోబరు 2 (నవభూమి ప్రతినిధి):** రాష్ట్ర వ్యాప్తంగా చెరువులు నిండుకుండలా మారాయని తెలంగాణ జిల్లాల్లోని అన్ని చెరువుల్లో చేపల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. దీంతో సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 3 వ తేదీ నుండి చేప పిల్లల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని ఆదేశించారు. అన్ని జిల్లాల్లో తెలంగాణ మత్స్యశాఖ తరుపున చేపల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. జిల్లాలో మంత్రులు ,విప్ లు , ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు ,ఎంపిలు కార్పోరేషన్ చైర్మన్ లు , ప్రభుత్వ సలహాదారులు మత్స్య కార్మిక కుటుంబాలకు అండగా ఉండే విధంగా చేపల పంపిణీ కార్యక్రమం లో పాల్గొనాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వంలో వ్యవసాయం దాని అనుబంధ రంగాల్లో వెలుగులు నింపేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని అందులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా చెరువుల్లో చేప పిల్లల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. చెరువుల్లో వేసే దానిలో నాణ్యమైన చేప పిల్లల పంపిణీ చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. చేప పిల్లల పంపిణీ గ్రామాల్లో ఒక పండగ వాతావరణంలో జరగాలని సూచించారు. అన్ని చెరువులు , ప్రాజెక్ట్ లు జలకళ సంతరించుకోవడంతో చేప పిల్లల పంపిణీ భవిష్యత్ లో మత్స్యకారుల కుటుంబాల్లో సిరులు కురవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. ఫిషరీస్ కార్పోరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, ఫిషరీస్ డిపార్ట్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ సబ్యసాచి ఘోష్ తో పాటు , డైరెక్టర్ ప్రియాంక అలా చేప పిల్లల పంపిణీ కార్యక్రమంకి సంబంధించిన ఏర్పాట్లు చేయాలని సూచించారు.

# విజయవాడ మహానగం, నారాయణి సేన లలితా సహస్రనామ పారాయణ ఆహ్వానం: నర్సింగు శ్రీలతా రాణి





**ఖైరతాబాద్, అక్టోబరు 2 (నవభూమి ప్రతినిధి):** హిందూ పరిషత్ రక్షితఃవిశ్వ హిందూ పరిషత్ విజయవాడ మహానగర్ మరియు నారాయణి సేనలలితా సహస్రనామపారాయణ ఆహ్వానముఅగ్నిహోత్రం వేణుగోపాల చార్యులు దసరా శరన్నవరాత్రుల సందర్భముగా తేది 04-10-2024 శుక్రవారం సాయంత్రం 5.30 గంటల నుండిబి.ఎస్.యన్.యల్. ఆఫీస్ ఎదురు సందు, లయిన్స్ క్లబ్రోడ్ లోని శ్రీ సీతారామస్వామి వారి దేవస్థానం నందు, 6వ డివిజన్, చుట్టుగుంట, విజయవాడ.పాల్గొనే ప్రతి ఒక్కరికీ తాంబూలం, సహస్రనామ పుస్తకం, అమ్మవారి ప్రతిమ, కుంకుమ ప్రసాదం అందచేయబడును. ముందుగానే పేర్లు నమోదు చేసుకొనగల మనవి..నర్సింగు శ్రీలతా రాణి.

# సామ్రాజ్యవాదం హింసకు వ్యతిరేకంగా పోరాడటమే గాంధీజీకి నిజమైన నివాళి

## డివైఎఫ్ఐ కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులు: ఆది నాగరాజు




**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ 2:(నవభూమి ప్రతినిధి)** కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో గాంధీజీ జయంతి సందర్భంగా షాపూర్ నగర్ మెయిన్ రోడ్డు మీద గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు . ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు ఆది,నాగరాజు పాల్గొని మాట్లాడుతూ దేశంలో ఉన్న యువతీ యువకులు మతోన్మాదం సామ్రాజ్యవాదం ఉగ్రవాదం, హింస మరకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని దేశ సమైక్యత సమగ్రతలను కాపాడాలని కొన్ని మతోన్మాద పార్టీలు గాంధీని చంపిన గాడ్సే ను స్వతంత్ర సమరయోధుడిగా ప్రచారం చేస్తున్నారని చదువుకున్న యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా ఉపాధి చూపకుండా హిందుత్వ పేరుతోటి దేవుళ్ళ పేరుతోటి యువతను పక్క దారి పట్టిస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు పసుల అంజయ్య డివైఎఫ్ఐ మండల సహాయ కార్యదర్శి కరుణాకర్ మండల కమిటీ శ్రీనివాస్, సభ్యులు ఏ, సంతోష్ మహేందర్బి. కనకయ్య యాదవ్ రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన సిపిఐ నాయకులు



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 2(నవభూమి ప్రతినిధి)** చివరి బస్టాప్ వద్ద గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన సిపిఐ నాయకులు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు హరినాథ్,సహదేవ్, రాములు,యివజన సంఘం కార్యదర్శి వెంకటేష్, ప్రజానాట్యమండలి బాబు,సిపిఐ నాయకులు ఇమామ్,శ్రీశైలం,మధు,చంద్రయ్య యువజన సంఘం నాయకులు ఉపేందర్,శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్‌గాంధీది త్యాగాల కుటుంబం.. చిల్లర కుటుంబం కేటీఆర్‌ది

## గాంధీ భవన్ మీడియా సమావేశంలో జగ్గారెడ్డి



**ఖైరతాబాద్, అక్టోబరు 2 (నవభూమి ప్రతినిధి):** గాంధీ భవన్ మీడియా సమావేశంలో జగ్గారెడ్డి మాట్లాడుతూబీజేపీ రైతుల కోసం అని దీక్ష చేశారు. రైతులకు రుణ మాఫీ జరగలేదు.ఆదీక్ష వలన రైతులకు వచ్చే ప్రయోజనం లేదు అన్నారు.కాంగ్రెస్..రాహూల్ గాంధీ ఇచ్చిన హామీ ప్రకారం రుణమాఫీ చేశారు సిఎం ఆర్థికంగా ప్రభుత్వం ఇబ్బంది ల్లోఉన్నా. సిఎం. మంత్రులు 31 వేల కోట్ల రూపాయలు రుణమాఫీకి తీర్మానం చేసి.18 వేల కోట్లు బ్యాంకుల ఖాతాలో వేశారు.8 నెల్ల లోపే రుణమాఫీ చేశాం. మిగిలినవి డాటా సరిగా లేక ఆలస్యం అవుతుందిదీంట్లో దాచుకునేదిఏముందిబీజేపీ నేతలు ఇందిరాపార్క్ దగ్గర రుణమాఫీ జరగలేదు అని దీక్ష చేసిందితెలంగాణ లో బీజేపీ కి రాజకీయంగా ఉనికి పెంచుకునే పనిలో పడిందికాంగ్రెస్ మీద బురద జల్లె పనిలో పడింది బీజేపీమాపై విమర్శించే హక్కు లేదు బీజేపీ కిమోడీ ఎన్నికల సమయం లో నల్లదనం తెచ్చి ప్రతీ పేదవాడి అకౌంట్ లో వేస్తా అని చెప్పలేదాపదేండ్లు బీజేపీ అధికారంలో ఉండి పేదల అకౌంట్ లోకి చిల్లి గవ్వ వేశారాఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తా అన్నారు.. 22 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉండే.. చర్చకు సిద్ధంగా ఉన్నారా రైతుల ఆదాయం రెట్టింపు చేస్తాం అన్నారు.సమాధానం ఉందాదేశ రైతుల నడ్డి విరిచేలా నల్ల చట్టాలు తెచ్చింది నిజం కాదాదీక్షలు చేస్తున్న రైతులను తొక్కి చంపిన చరిత్ర మీది కాదాధరలుతగ్గిస్తామనిచెప్పిడబుల్చేశారునిజంకాదామన్మోహన్ సింగ్ ప్రధాని గా ఉన్నప్పుడు తులం బంగారం 28 వేలు..మోడీ అధికారంలోకి వచ్చాకా.. లక్ష తులం అయ్యిందివీటికి తెలంగాణా బీజేపీ నేతలు సమాధానం చెప్పగలరాతులం బంగారం లక్ష చేసినా.. తెలంగాణ లో మహిళలు 8 మంది ఎంపీలను గెలిపించారుఎందుకు అనే ఆలోచనే చేయలేదా ప్రజలు.. బాధ అనిపించడం లేదా.గ్యాస్ధరపెంచారుకోపంరావడంలేదాపెట్రోల్..డీజిల్ ధరలు పెంచినా..కోపం రావడం లేదాధరలు పెంచినా ఓటేస్తారు అని బీజేపీ వాళ్లకు కండ్లు నెత్తికి ఎక్కినయ్‌బీజేపీ వాళ్ళ లెక్క డ్రామాలు వేయడం రాదుకాంగ్రెస్ నేతలు ప్రాక్టికల్ గా ఉంటాం బీజేపీ నేతలు నటనలో పుట్టినటనలో పెరిగారు బిజెపి నేతలు డ్రామా నేతలు

సినిమా వాళ్ళు మేకప్ వేస్తారు..కానీ బీజేపీ నేతలు ఏం వేయని డ్రామా ఆర్టిస్టులు కాంగ్రెస్ ప్రభుత్వం నిజం.. బీజేపీ ప్రభుత్వం అబ్బద్దం కొండా సురేఖ ది తప్పే లేదుకేటీఆర్..నీ సోషల్ మీడియా తప్పుగా ట్రో ల్ చేసిందపదేళ్లు ప్రభుత్వం లో ఉన్న కేసీఆర్..పెద్దరికంగా వ్యవహారం ఉండాల్సింది మీ సోషల్ మీడియా నీ కంట్రోల్ చేయకపోవడం తప్పుపుండు మీద కారం చల్లినట్టు కేటీఆర్ చేశారుఅసలేకొండా ఫైర్ పట్టుకోకుంటే ఏం అనదు.తెలిసి కూడా ఎందుకు అమే జోలికి పోయావుమీ పార్టీలో కేసీఆర్..కేటీఆర్ లకు దండలు వేసిన ఆడవాళ్ళను అలాగే చూస్తారాఇంత పరిజ్ఞానం కూడా బి ఆర్ ఎస్ లేక పోవడం బాధ కారం బీ ఆర్ ఎస్‌వాళ్ళు ఎలాంటి సంస్కృతి తెస్తున్నారు.పదేళ్లు రాజభోగాలు అనుభవించారు కదా ఇంకో పదేళ్ల పాటు ఓపిక పట్టు కేటీఆర్ పరిపూర్ణచెందిన నాయకుడిగా గుర్తింపు తెచ్చుకోరాజకీయ పరిపూర్ణత లేని నాయకుడిగా మిగలకు కేటీఆర్కొండా సురేఖ కి కేటీఆర్ క్షమాపణ చెప్పుకేటీఆర్ తప్పు చేసి డిస్టబ్ చేసి.. ఆమెకు అనే అవకాశం మీరు ఇచ్చారుఇంట్లో ఉన్న ఆమెని రెచ్చగొట్టి..తన్నించుకుంటున్నాడు కేటీఆర్కొండా సురేఖ తో కొట్లాడు డు అంత ఈజీ కాదురాహుల్ గాంధీపై కేటీఆర్ నింద వేయడం సరికాదు.గాంధీ కుటుంబం నుండి ప్రజలకు బాగా తెలుసు52 ఏండ్లు దేశాన్ని పాలించింది రాహుల్ గాంధీ కుటుంబంవాళ్ళ ఆస్తులు..ప్రభుత్వ బంగ్లా లేమీరు సంపాదించింది ఎంతఅంతా..మీలాగామీ నాన్నలాగాసం పాదిస్తారుఅనుకోకండిరాహుల్ గాంధీ ఒక్క మాట చెప్తే.. పువ్వుల్లో పెట్టుకుని పెంచుతాం మా పార్టీ..కార్యకర్తలుకేటీఆర్ టెంప్ట్ అయ్యి మాట్లాడుతున్నాడునోరు పారేసుకోకు.. రాహూల్ గాంధీని విమర్శించి పలచన కాకుమూసి డబ్బులతో రాహుల్ గాంధీ బతకాలి అనుకుంటాడంఇంత చిల్లర మాటలు మాట్లాడకుహైడ్రా విషయంలో సిఎం అచి తూచి వ్యవహారం చేస్తున్నారు.లాభ నష్టాలు అనేది సిఎం కి ఆలోచన ఉంటుంది.జాగ్రత్త చేసేందుకే నేను హైడ్రా మీద ప్రకటన ఇచ్చాఇంకా కొందరు అధికారులకు బీఆర్ఎస్ సోపతి పోవడం లేదు మా ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవాలనిచూస్తున్నారు.అలాంటి అధికారులు అత్యుత్సాహం చూపెట్టొద్దు అని చెప్పినాఆర్ ఎస్ ప్రవీణ్ మంచి అధికారి.కానీ లీడర్ కాదుకాబట్టి ఆయన కామెంట్స్ అంత సీరియస్ గా తీసుకోవద్దు అని గాంధీ భవన్లో మీడియాతో సమావేశం లో ఫైర్ అయ్యారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నాను

## నవరాత్రి ఉత్సవాల సంధర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత చేప పిల్లల పంపిణీ చేస్తున్నాం:ఫిషరీస్ కార్పోరేషన్ ఛైర్మనమెట్టు సాయికుమార్



**ఖైరతాబాద్, అక్టోబర్ 2 (నవభూమి):** మెట్టు సాయికుమార్.. ఫిషరీస్ కార్పోరేషన్ ఛైర్మన్నవరాత్రి ఉత్సవాల సంధర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత చేప పిల్లల పంపిణీ చేస్తున్నాం..రేపు మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం సమక్షంలో కరీంనగర్ లో ఈ కార్యక్రమం ప్రారంభిస్తాం..మొదటి విడతలో భాగంగా కరీంనగర్, వరంగల్ ,గద్వాల లో స్టార్ట్ చేస్తున్నాం..తర్వాత అన్ని చెరువు లలో ఈ కార్యక్రమం చేస్తాం.ఉచిత చేప పిల్లల పంపిణీ పారదర్శకంగా చేపడుతున్నాం..గత ప్రభుత్వ తప్పిదాలు మళ్ళీ పునరావృతం కావు.గత పదేళ్ల లో చేప పిల్లల పంపిణీలోభారీకుంభకోణంజరిగింది.చెరువు రకాలను బట్టి 3 రకాల చేపలను ఉచితం గా ఇస్తున్నాం.

## మహాత్మా గాంధీకి నివాళులు అర్పించాన ఎంపి ఈటల రాజేందర్





**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 2-(, నవభూమి ప్రతినిధి ):** షాపూర్ నగర్ పరిధిలో గాంధీ జయంతి సందర్భంగా పూల మాలలు వేసి నివాళులర్పించిన బిజెపి నాయకులు మేడ్చల్ మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ జిల్లా కన్వీనర్ మల్లా రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్ రెడ్డి గారు, గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి జే.కే శేఖర్ యాదవ్ దివాకర్ నందన్ భరత్ సింహ రెడ్డి డివిజన్ అధ్యక్షులు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## గాంధీజీకి ఘన నివాళులర్పించిన కార్పొరేటర్



**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :**మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మల్కాజిగిరి లోని గాంధీ పార్క్ లో మహాత్ముడి విగ్రహానికి బుధవారం డివిజన్ కార్పొరేటర్ వి శ్రవణ్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గాంధీజీ చూపించిన అహింస మార్గంలో పయనించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నందు యాదవ్, రవి, మహేష్, సునీల్ యాదవ్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు గొప్ప ప్రారంభం దసరా, దీపావళి ఉత్సవ మేళ-

నెడే గొప్ప ప్రారంభం దసరా దీపావళి ఉత్సవ మేళ- 2024.,131 డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి కె గౌరిశ్ పారిజాత చేతుల మీదుగా ప్రారంభం చెయ్యటం జరిగింది బిగ్గెస్ట్ లండన్ బ్రిడ్జ్ గేట్, షాపింగ్ మాల్, ఇటాలియాన్ అమ్యూజ్ మెంట్ కొట్స్.ఉదయం నుండీ సాయంత్రం వరకు ప్రతిరోజు దసరా మరియు దీపావళి ఉత్సవ మేళ హెచ్ఎంటి గ్రౌండ్స్ చింతల్ కుత్బుల్లాపూర్ నందు జరుగుతుందని ప్రోప్రైటర్ తెలియజేశారు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి సమక్షంలో పార్టీలో చేరిన యువకులు



**మల్కాజిగిరి-నవభూమి ప్రతినిధి :** మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో ఇందిరా నెహ్రూ నగర్ కు చెందిన సాధు పరమేశ్ ఆధ్వర్యంలో పలువురు యువకులు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం కొనసాగుతుందని ప్రజల్లో వర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కన్నమల్ల నాగరాజ్, వెంకటేష్ యాదవ్ ,ఫరీద్ ,ప్రవీణ్ పాల్గొన్నారు

## డిప్యూటి మేయర్‌ను దేవి నవరాత్రి ఉత్సవాలకు ఆహ్వానించిన బృందావనం ఎస్టేట్ వేల్పేర్ అసోసియేషన్



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 2: ( నవభూమి ప్రతినిధి)** డిప్యూటి మేయర్ ధనరాజ్ యాదవ్ ని మర్యాద పూర్వకంగా కలిసిన నిజాంపేట్ 14వ డివిజన్ సాయి బృందావనం ఎస్టేట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఈ సందర్భంగా విజయదశమి సందర్భంగా వారి ఆధ్వర్యంలో నిర్వహించనున్న శ్రీ దేవీ శరన్నవరాత్రి మహోత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగా హాజరు కాగలరని ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో 14 వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బొబ్బా శ్రీను, యువ నాయకులు ఆనంద్ రెడ్డి, సాయి బృందావనం ఎస్టేట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక కాలనీ వాసులు ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తున్నాం: తీవ్రంగ ఖండిస్తున్నాం

- పోరాట సమితిఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి వినతిపత్రం అందజేత
- కాంగ్రెస్ పార్టీ వైఖరి మార్చుకోవాలి చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారం రిజర్వేషన్లు పెంచాలి





**హైదరాబాద్-నవభూమి (ప్రతినిధి):** ఎస్సీ వర్గీకరణ అంశంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తున్నాం తీవ్రంగా ఖండిస్తున్నామని రిజర్వేషన్ వ్యతిరేక పోరాట సమితి నాయకులు స్పష్టం చేశారు . ఇట్టి తీర్పు రాజ్యాంగానికి మరియు ఆర్టికల్ 341కు విరుద్ధంగా ఉన్నది.ఎస్సీ వర్గీకరణ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం వేసిన క్యాబినెట్ సబ్ కమిటీని వెంటనే రద్దు చేయాలి జ్యూడిషల్ కమిషన్ను నియమించాలి అని డిమాండ్ చేస్తున్నాము ఎస్సీ వర్గీకరణ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం వ్యతిరేకిస్తున్నాం వివరించారు .ఎస్సీ వర్గీకరణ అంశము దేశ వ్యాప్తంగా ఉన్న సమస్య రెండు తెలుగు రాష్ట్రాలకు వర్తించదు భారతదేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలకు వర్తిస్తుంది కాబట్టి ఉత్తర భారత దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలు దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి దాంతోపాటు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న మాలలు అందరూ కూడా వ్యతిరేకిస్తున్నాము. తెలంగాణ రాష్ట్రం లో ఉన్న మాలలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు వివరించారు.

కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ రాహుల్ గాంధీ, మల్లికార్జున్ కరిగే, తీసుకున్న నిర్ణయాలకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉండాలి. కేంద్ర ఏఐసీసీ రాహుల్ గాంధీకి వ్యతిరేకముగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారు. దీనిని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని రిజర్వేషన్ వ్యతిరేక పోరాట సమితి ప్రతినిధులు చెప్పారు. మాలలు ఇందిరాగాంధీ కాలం నుండి నేటి రాహుల్ గాంధీ సోనియా గాంధీ మల్లికార్జున్ కరిగే ఎనుముల రేవంత్ రెడ్డి వరకు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వడం జరిగింది. కాంగ్రెస్ పార్టీలో ఉన్న మాలలు తమ ఇంటి పార్టీ లాగా పని చేశారు. ఇది మర్చిపోయి మాట్లాడుతున్న ముఖ్యమంత్రి వైఖరిని మార్చుకోవాలి. మాలలు కాంగ్రెస్ పార్టీకి మద్దతునిచ్చి ముఖ్యమంత్రిని చేసుకుంటే మాదిగలు బిజెపి పార్టీకి మద్దతు ఇచ్చి కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పని చేయడం జరిగింది. ఈ విషయాన్ని గమనించిన కేంద్ర బిజెపి పార్టీ మాలలకు మరియు కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా సుప్రీంకోర్టు తీర్పును ఇప్పించడం జరిగింది. ఇది సుప్రీం కోర్టు తీర్పు కాదు నరేంద్ర మోడీ తీర్పు అని భావిస్తున్నాము. దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము.ఎస్సీ లో ఉన్న 59 కులాలకు న్యాయం జరగాలంటే కులగణ ను గ్రామస్థాయి మండల స్థాయి జిల్లాస్థాయి రాష్ట్రస్థాయి వరకు చేయాలని, విద్య ఉద్యోగ ఉపాధి ప్రభుత్వ సంక్షేమ పథకాలలో లబ్ది పొందిన కులాలు ఎన్ని లబ్ధి పొందని కులాలు ఎన్ని వారి యొక్క లెక్కలను తీయాలని, సామాజికంగా ఆర్థికంగా రాజకీయపరంగా వెనుకబడిన కులాల యొక్క లెక్కలను కూడా తీయాలని, వెనుకబడిన కులాలకు వారి అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన బడ్జెట్ను కేటాయించి వారిని అభివృద్ధి పథంలో నడిపించాలి.

ఎస్సీ వర్గీకరణ అంశంపై కాంగ్రెస్ పార్టీ వైఖరిని మార్చుకోకుంటే వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని మాలలు చిత్తుచిత్తుగా ఓడిస్తామని హెచ్చరిస్తున్నాము. మాలల ఓటు బ్యాంకును కాంగ్రెస్ పార్టీ కోల్పోతుందని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాము. కార్యక్రమంలో ఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కోకన్వీనర్లు చెరుకు రాంచందర్, రాజు ఉస్తాద్, జి.చెన్నయ్య, బేర బాలకిషన్, నల్లాల కనక రాజు, కరణం కిషన్, మంత్రి నర్సింహ, మేక వెంకన్న,నాను, బూర్గుల వేంకటేశ్వర్లు, జంగా శ్రీనివాస్ , గోపోజు రమేశ్,సుదీర్,వినోద్ కుమార్,రవి,సత్యనారయణ,రాజు, చేతన్,వినోద్,ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారులకు న్యాయం చేస్తానని హామీ

**టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్**



**వనస్థలిపురం నవభూమి ప్రతినిధి :** వనస్థలిపురం రైతు బజార్ తోపుడు బండ్ల చిరు వ్యాపారులు పండ్లు, పూలు విక్రయించుకునేలా అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తానని టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు వనస్థలిపురం రైతు బజార్ వద్ద తోపుడు బండ్లు, దుకాణాలు తొలగించిన నేపథ్యంలో చిరు వ్యాపారుల వినతి మేరకు మధుయాష్కి గౌడ్ రైతు బజార్ ప్రాంతాన్ని సందర్శించారు చిరు వ్యాపారలతో మాట్లాడారు తమ తోపుడు బండ్లు, దుకాణాలు తొలగించడంతో రోడ్డున పడ్డామని, జీవనోపాధి కోల్పోయామని వారు ఆవేదన వ్యక్తం చేశారు తమకు న్యాయం చేయాలని కోరారు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా తమ తోపుడుబండ్లను, దుకాణాలను తక్కువ స్థలంలో క్రమ పద్ధతిలో ఏర్పాటు చేసుకుంటామని పేర్కొన్నారు స్పందించిన మధుయాష్కీ తోపుడు బండ్లు, దుకాణాలు ఏకపక్షంగా తొలగించడంలో అధికారులు వ్యవహరించిన తీరు సరికాదన్నారు అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు తో మాట్లాడి చిరు వ్యాపారులకు న్యాయం చేస్తానన్నారు ట్రాఫిక్ ఇబ్బందులు కలకుండా కూడా తగిన జాగ్రత్తలు తీసుకుని దుకాణాల ఏర్పాటు పై నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందన్నారు త్వరలోనే తగిన నిర్ణయం తీసుకొని చిరు వ్యాపారులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కుట్ల నరసింహ యాదవ్, మహిళా నాయకురాలు స్వర్ణ మాధవి, సామ మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# గాంధీజీ ఆశయ సాధన కై యువత కృషి చేయాలి:

**కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇన్చార్జి: కొలను హనుమంత్ రెడ్డి**







**హైదరాబాద్-నవభూమి (ప్రతినిధి):** జాతిపిత మహాత్మ గాంధీ గారి జయంతి సందర్భంగా ఆ మహనీయునికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 డివిజన్ జీడిమెట్ల, ప్రగతి నగర్లో మహాత్మ గాంధీ విగ్రహానికి పూల మల వేసి నివాళు లర్పించారు 126 డివిజన్ జగత్గిరిగుట్ట డివిజన్ లోని మహాత్మగాంధీ రక్త దాన శిభిరంలో పాల్గొన్న లికుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గారులి. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి, దమ్మని శ్రవణ్ కుమార్, అవిజె జేమ్స్, బేకు శ్రీనివాస్, రంగారావు, కోలన్ రాజశేఖర్ రెడ్డి, గణేష్, కృష్ణ రెడ్డి, నాగారాజు, సతీష్ బాబు, మధుసూదన్ రెడ్డి, ప్రవీణ్, ఖలీమ్ ,బలప్ప, రఫాత్, రాంచందర్ నాయక్, వీర బాబు, మల్లికార్జున్, రవి, కృష్ణ గౌడ్, రషీద్, పిల్లి ఆంజనేయులు, శ్రీనివాస్ రెడ్డి మరియు మహిళా నాయకులు లక్ష్మి, చంద్రకళ , స్వాతి, కౌసల్య మరియు తదితర డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

# అహింస ద్వారా ఎలా జీవించాలో తెలిపిన గొప్ప అహింసవాది గాంధీజీ : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్













**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 2 (నవభూమి ప్రతినిధి):** గాంధీ జయంతి వేడుకల్లో ఈరోజు జగద్గిరిగుట్ట డివిజన్ ఆర్యవైశ్య సంఘం భవనంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై మహాత్మా గాంధీ చిత్రపటానికిపూలమాలవేసనివాళులర్పించిన అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ ప్రేమ, సత్యం, అహింస అనే మూడు ఆయుధాల ద్వారా ఎదుటి వారి ప్రేమను ఎలా పొందవచ్చో ప్రపంచానికి చాటిన గొప్ప అహింస వాది మహాత్మా గాంధీ. దేశ స్వతంత్రంలో ఆయన చేసిన సేవలను ఎన్నటికీ మరువలేమన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ ప్రెసిడెంట్ రుద్రా అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య, దాసు, ప్రభాకర్, విఠల్, భాస్కర్ రెడ్డి, అశోక్, బ్రహ్మానంద చారి, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పార్శి ప్రకాష్ గుప్త, ప్రధాన కార్యదర్శి తీరాల శ్రీనివాస్ గుప్త, కోశాధికారి దొంతుల అన్నయ్య, యూత్ ప్రెసిడెంట్ పి. నరేష్ కుమార్, వేణు, రమాకాంత్, సంఘం సభ్యులు, మహిళా విభాగం అధ్యక్షురాలు జయశ్రీ, పాలకవర్గం సభ్యులు, కన్యకా పరమేశ్వరి దేవస్థానం చైర్మన్ రేగూరి ప్రవీణ్ గుప్తా, అధ్యక్షులు ఉప్పల రమేష్ గుప్తా, దేవస్థాన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్





**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 2:(నవభూమి ప్రతినిధి)**మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గాజులరామారం డివిజన్, సుభాష్ చంద్ర బోస్ నగర్ లోని గాంధీ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ పూల మాల వేసి, నివాళులు అర్పించారు. ప్రపంచానికి అహింస మార్గాన్ని చూపిన గొప్ప మహనీయుడని, ఆయన చూపిన సత్య మార్గంలో నడిచి, ఆ మహాత్ముడి ఆదర్శాలను ఆచరణలోకి తీసుకురావాలని మాజీ ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బలరాం, జహంగీర్ భాయ్, బుచ్చిరెడ్డి, పద్మ, అశోక్, రవీందర్ రెడ్డి, ఎం పద్మ, రాధిక, శివ, నారాయణ, ఎం రవళి, పావని, రామ్మోహన్, హైమద్, రజాక్, దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.

# మక్కా వెళుతున్న నవరంగ్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు షేక్ జలీల్







**ఖైరతాబాద్ ,అక్టోబరు 2 (నవభూమి ప్రతినిధి):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సిరి, సంపదలతో వర్ధిల్లాలని.రాష్ట్ర ప్రజలందరూ సుఖ, సంతోషాలతో ఉండాలని మహమ్మద్ ప్రవక్త ను ప్రార్థించేందుకు మక్ వచ్చానని అని అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తో పాటు భారతదేశంలో కూడా నిత్యం సిరి,సంపదలతో ఉండాలని కోరుతూ నిత్యం దైవ భక్తితో లక్షలాదిమంది ప్రార్థనలు చేసే పవిత్రమైన మక్కా , మదీనా మసీదుకు వెళుతున్నానని నవరంగ్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు షేక్ జలీల్ వెల్లడించారు. ఆదివారం సాయంత్రం విలేకరులతో జలీల్ మాట్లాడుతూ ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు, భారతదేశ ప్రజలందరూ సుఖ, సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని మహమ్మద్ ప్రవక్త బోధించిన విధంగా మక్కాలో ఏడు రోజులు, మదీనా లో ఏడు రోజులు, మసీదుకు వెళ్లి ప్రజలందరి తరపున తరపున ప్రత్యేక ప్రార్థన చేసేందుకు వెళుతున్నట్లు జలీల్ తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్రానికి పట్టిన దుష్ట, పీడన వదిలి పాడి, పంటలతో అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా పయనించాలని కోరుతూ ఈ మక్కాయాత్రకు వెళుతున్నాను అన్నారు. వర్గ విభేదం లేకుండా దేశ, రాష్ట్ర ప్రజలందరూ అన్ని విధాల ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, మంచి జీవితాన్ని కొనసాగించాలని అల్లాని ప్రార్థించేందుకు నేను వెళ్ళు తున్నట్లు ఆయన తెలిపారు.

# మూసి పరివాహక కాలానివాసులకు అండగా దేవిరెడ్డి సుధీర్ రెడ్డి





**హైదరాబాద్ నవభూమిబ్యూరో:** ఎల్బినగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి చైతన్యపూరి కొత్తపేట డివిజన్ పరిధిలోని మూసీ పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న చుట్టుపక్కల కాలనీవాసులు(భవాని నగర్,ద్వారాకపురం,గణేష్ పూరి కాలనీ,ఇంద్ర నగర్,ఫణిగిరి కాలనీ,మారుతీ నగర్,వినాయక నగర్,సత్య నగర్,బృందావన్ కాలనీ)వారిచే వారి యొక్క క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు అధికారులు ఏ ఒక్క ఇంటిని ముట్టుకొనియమని తెలిపారు ఇక్కడ నివసించే కాలనీవాసులు ఎవరు భయభ్రాంతులకు గురి కావద్దని,ఇక్కడ ఇండ్లను కూల్చాలంటే మమ్ములను దాటుకొని రావాల్సి వస్తుందని,నేను మీకు ఎలాంటి హాని జరగనివ్వనని,నేను మీకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు ఇక్కడి ప్రజలు 1964 సంవత్సరం వరకు మూసి నీళ్లను త్రాగేవారని,రాను రాను మురికి కుపంగా మారిందని,నేను ఎమ్మార్డీసీఎల్ చైర్మన్గా ఉన్నప్పుడు మూసి ప్రక్షాళన కార్యక్రమాన్ని 2020 లో ప్రారంభించామని,మూసి బెడ్లపై కొన్ని వేల కోట్ల రూపాయలతో 32 ఎస్టిపి ప్లాంట్లను ఏర్పాటు చేశామని,అవి ఇప్పుడు పూర్తి అయ్యాయని తెలిపారు గత ముఖ్యమంత్రి కేసీఆర్ కి నేను 50 మీటర్ల బఫర్ జోన్ నిర్ణయిస్తే చాలామంది ఇండ్లు కోల్పోతారని తెలియజేయగా దాని నిర్ణయం వెనక్కి తీసుకున్నారని తెలిపారు ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతాం అంటే మేము ఒప్పుకోమని తెలిపారు లేకపోతే ఇక్కడ ప్రజలకు మేము అండగా ఉండి కూల్చివేతలు అడ్డుకుంటాం అని తెలియజేశారు ఇది ప్రజల సమస్య కాబట్టి అన్ని పార్టీలు కలిసికట్టుగా పోరాడుధామని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జిన్నారం విఠల్ రెడ్డి,సాగర్ రెడ్డి,డివిజన్ల అధ్యక్షులు తోట మహేష్ యాదవ్,లింగాల రాహుల్ గౌడ్,సొంటి చంద్రశేఖర్ రెడ్డి,త్రివేది మరియు పలువురు నాయకులు,కాలనీవాసులు పెద్దఎత్తున పాల్గొన్నారు

# జిట్టా సునీల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో బాలాజీ నగర్ డివిజన్లో పిల్లలకు ఉచిత వైద్య శిబిరం

## ముఖ్యఅతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్

## పిల్లలు ఆరోగ్యంగా ఉంటే దేశం పటిష్టంగా ఉంటుంది






**కూకట్పల్లి, అక్టోబర్ 02, (నవభూమి ప్రతినిధి) :** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలో బుధవారం ఘనంగా నిర్వహించారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని జవహర్ బాల్ మంచ్ స్టేట్ కోఆర్డినేటర్ జిట్టా సునీల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో బాలాజీ నగర్ డివిజన్, ప్రగతి నగర్ కమ్యూనిటీ హాల్ లో వసుంధర హాస్పిటల్ యాజమాన్యం సౌజన్యంతో పిల్లలకు ఉచిత వైద్య శిబిరంను నిర్వహించారు. జవహర్ బాల్ మంచ్ రాష్ట్ర చైర్మన్ మామిడి రిషికేష్ రెడ్డి ఆదేశాల మేరకు, ఈ వైద్య శిబిరంలో డాక్టర్ నితీష్, డాక్టర్ అరుణ్ పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.భావితరానికి బాటలు వేసే వారు పిల్లలని, పిల్లలు ఆరోగ్యంగా ఉంటే దేశం పటిష్టంగా ఉంటుందని సునీల్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లీ నియోజకవర్గ ఇన్చార్జి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్ళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేష్, బి బ్లాక్ ప్రెసిడెంట్ తూము వేణు, లక్ష్మణ్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా జనరల్ సెక్రటరీ రాహుల్ సింగ్, యూత్ కాంగ్రెస్ నాయకులు సుశీల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ ఆశయ సాధనకై కృషి చేయాలి :మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 2(నవభూమి ప్రతినిధి)** గాంధీ జయంతి సందర్బంగా గాంధీజీ గారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళ్లుఅర్పించారు.సురేశ్ రెడ్డి. మోహన్దాస్ కరంచంద్ గాంధీ, మహాత్మా గాంధీగా ప్రసిద్ది చెందారు, భారతదేశం యొక్క ప్రధాన రాజకీయ ఆధ్యాత్మిక నాయకుడు, స్వతంత్ర పోరాటం లో ఎనలేని కృషి చేశారు అని అన్నారు.అతను 1922లో సహాయ నిరాకరణ ఉద్యమం మరియు 1930లో సాల్ట్ మార్చ్ స్వాతంత్ర్య పోరాటంలో 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో దేశాన్ని నడిపించి భారత స్వతంత్ర సమరంలో తన యొక్క ముద్ర ఎప్పటికి చెరిగి ముద్ర అన్నారు.ఈ కార్యక్రమం లో డివిజన్ ప్రధాన కార్యదర్శిశివాజీ, విజయ్,శివాగౌడ్, జహంగీర్,రాజు గౌడ్, ప్రభాకర్, రాజీవ్ గృహకల్ప గౌడ సంగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన డిప్యూటీ మేయర్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్లు

**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 2(నవభూమి ప్రతి నిధి)** భారత స్వాతంత్ర్య ఘట్టంలో తన దైన శాంతియుత మార్గంతో స్వాతంత్ర్య సమరాన్ని సంపూర్ణం గావించిన మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా నిజంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని నిజాంపేట్ బస్టాప్ వద్ద గల గాంధీజీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ,ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్లు రాఘవేంద్ర రావు, గాజుల సుజాత .ఈ కార్యక్రమంలో నాయకులు మేకల మధుసూదన్, శివ, యువకులు ప్రవీణ్, చరణ్, రామ్ చరణ్, తదితరులు పాల్గొన్నారు.



# గాంధీ చిత్రం పటానికి పూల మాల వేసి, నివాళులు అర్పించిన మేయర్ నీలా గోపాల్ రెడ్డి




**కుత్బుల్లాపూర్ , ఆక్టోబర్ 2:(నవభూమి ప్రతినిధి )** జాతి.పిత మహాత్మా గాంధీజి జయంతి సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ప్రజాప్రతినిధులతో కలిసి మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భారత స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఉత్తమ సేవలు అందించిన మున్సిపల్ సిబ్బందికి, ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన పలు పోటీలలో విజేతలకు సర్టిఫికెట్స్ ను మేయర్ చేతుల మీదుగా, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఆగం పాండు ముదిరాజ్,సురేష్ రెడ్డి,గాజుల సుజాత,రాఘవేంద్ర రావు,కో ఆప్షన్ సభ్యురాలు వాణీ స్టీఫెన్ పాల్ ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది, సీనియర్ నాయకులు,యువ నాయకులు,మహిళా నాయకులు, ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.




# ఆలోచనే కాదు.. మేధో హక్కులపైనా బోధన

## సైన్స్, ఇంజినీరింగ్ విద్యార్థులకు ఓయూలో ప్రత్యేక కోర్సులు



**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

న్యాయశాస్త్ర విద్యార్థులకు మాత్రమే పరిమితమైన మేధో హక్కుల పరిరక్షణ, పేటెంట్ హక్కుల సబ్జెక్టులను సైన్స్, ఇంజినీరింగ్ విద్యార్థులకూ ఉస్మానియా విశ్వవిద్యాలయం న్యాయశాస్త్ర కళాశాల నేర్పిస్తోంది.

సృజనాత్మక ఆవిష్కరణలు, కొత్త వస్తువులు, యంత్రాలు, పరికరాలను వినూత్న పద్ధతుల్లో తయారు చేస్తున్న విద్యార్థులు, ఆచార్యులకు ఇది ఎంతో ఉపకరిస్తోంది. దీనికి అదనంగా విశ్వవిద్యాలయాల్లో ఆచార్యులు, విద్యార్థులు నిర్వహిస్తున్న పరిశోధనలకు మేధో హక్కుల పరిరక్షణ, పేటెంట్లపై రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి(కౌన్సిల్ ఫర్ సైన్స్ అండ్ టెక్నాలజీ) సాయమందిస్తోంది. న్యాయపరమైన అంశాలను తెలిపేందుకు, వారి ద్వారానే పేటెంట్ హక్కులకు దరఖాస్తులు చేయించేందుకు శిక్షణ ఇస్తోంది. కేంద్ర డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం నిధులు సమకూర్చుతోంది. ఏటా ఒక్కో వర్సిటీ నుంచి 3 పేటెంట్లు, 2 ట్రేడ్ మార్కు హక్కులు దరఖాస్తు చేసేలా రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి ప్రతినిధులు సాంకేతిక సహకారాన్ని అందించనున్నారు. పరిశోధనలపై పేటెంట్ హక్కులు, బహుళజాతి సంస్థలు రూపొందించిన సాఫ్ట్‌వేర్‌కు నకలు సృష్టించడం వంటి వాటిని నేర్చుకునేందుకు వీలుగా ఓయూ 'ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్' కోర్సును ప్రవేశపెట్టింది. సైన్స్, ఇంజినీరింగ్ విద్యార్థులకు మూడు, నాలుగు సెమిస్టర్లలో ప్రత్యేకంగా ఈ కోర్సు నేర్చుకుంటే సరిపోతుంది.

**ఉన్నత కొలువులు**

డిగ్రీ, ఇంజినీరింగ్ విభాగాల్లో మేధో పరిరక్షణ కోర్సును నేర్చుకుంటే బహుళజాతి సంస్థల్లో ఉద్యోగాలతోపాటు సొంతంగా ఉపాధి అవకాశాలను సృష్టించుకోవచ్చు. ఐటీ సంస్థలకు కన్సల్టెంట్లుగా ఉండొచ్చు..

### పేటెంట్లతోపాటు జియోగ్రాఫికల్ ఇండికేషన్

**- ప్రొఫెసర్ జీబీరెడ్డి, సీనియర్ ప్రొఫెసర్, ఉస్మానియా న్యాయశాస్త్ర కళాశాల**

కాపీరైట్లు, మేధో చౌర్యానికి అడ్డుకట్ట వేసేందుకు పేటెంట్లతో పాటు జియోగ్రాఫికల్ ఇండికేషన్‌పై విద్యార్థులకు మరింత అవగాహన కలుగుతోంది. జనవిశ్వాస్ చట్టంలో కేంద్ర ప్రభుత్వం ఇటీవల మార్పులు చేసింది. పేటెంట్ హక్కులున్న కంపెనీల వస్తువులను పోలిన వస్తువులను తయారు చేస్తే రూ.కోట్లలో జరిమానా విధించేందు అవకాశాలున్నాయి. ఈ శిక్షణతో భవిష్యత్తులో ప్రపంచవ్యాప్తంగా సృజనాత్మక సూచీ(ఇన్నోవేషన్ ఇండెక్స్)లో మన దేశానికి మెరుగైన ర్యాంకు లభిస్తుంది.

# యువత లాల్ బహదూర్ శాస్త్రి ఆశయాలకు పాటు పడాలి

## జేఎన్టీయూహెచ్ ప్రొటెక్షన్ ఫోర్స్ నాయకులు



**కూకట్ పల్లి, అక్టోబర్ 02, (నవభూమి ప్రతినిధి) :** యువత లాల్బాగ్ శాస్త్రి అనుగుణంగా నడుచుకోవాలని జేఎన్టీయూ హెచ్ ప్రొడక్షన్ ఫోర్స్ నాయకులు పేర్కొన్నారు. భారత రెండవ ప్రధాని, భారతరత్న లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించుకోని కూకట్ పల్లి జేఎన్టీయూ హెచ్లో గల ఈసీఈ డిపార్ట్మెంట్, సైన్స్ బ్లాక్ నందు జేఎన్టీయూ హెచ్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చెట్లకు నీరు అందే విధంగా గుంతలు తీసి, శ్రమదానం నిర్వహించారు. తదనంతరం లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జేఎన్టీయూ హెచ్ ప్రొటెక్షన్ ఫోర్స్ నాయకులు శివకృష్ణ, పిల్లి సిధార్థ మాట్లాడుతూ లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సంధర్భంగా శ్రమదానం కార్యక్రమానికి వచ్చిన విద్యార్థులను అభినందించారు. దేశం ఈ రోజు ఇంత సుబిక్షంగా, ప్రశాంతంగా ఉండటానికి సరిహద్దు దేశాలతో చక్కని ఒప్పందాలు చేసి, సునిశితమైన ఆర్థిక సంస్కరణలకు బీజం వేయటంలో ప్రధాన పాత్ర లాల్ బహదూర్ శాస్త్రినే పోషించారన్నారు. విధ్యార్థులు, యువతి యువకులు లాల్ బహదూర్ శాస్త్రి ఆశయాలకు పాటు పడాలన్నారు. ఈ కార్యక్రమం లో జేఎన్టీయూ హెచ్ ప్రొటెక్షన్ ఫోర్స్ నాయకులు చంద్రశేఖర్ పటేల్, అనీష్, ప్రఫుల్, కాశినాథ్, సాయి కుమార్ రాథోడ్, రోహిత్, విశ్వ తేజ, కిరణ్, అరవీంద్, బ్రహ్మం, విద్యార్థి నాయకురాలు సంగెం సిరి, మృదుల, ప్రతిభ తదితరులు పాల్గొన్నారు..

# గాంధీజీ బాటలో యువత పయనించాలి

**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ 2 ( నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ బస్ స్టాప్ వద్ద జాతి పిత మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహనికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమనికి సిపిఐ మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్, మండల నాయకులు ఆశి. యాదయ్య, దుర్గయ్య, కె. వాసు, నర్సింహా, జీతయ్య, భాగ్యమ్మ, నర్సమ్మ, అమృత,సత్తమ్మ, ముత్యాలు, తదితరులు పాల్గొన్నారు.

# చందానగర్ సర్కిల్‌లో బాపూజీ జయంతి

## నివాళి అర్పించిన డీసీ మోహన్ రెడ్డి

**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, అక్టోబర్ 2:** జాతిపిత మహాత్మా గాంధీ 155వ జయంతి వేడుకలను జిహెచ్ఎంసి చందానగర్ సర్కిల్ కార్యాలయంలో బుధవారం జరిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమీషనర్ పి.మోహన్ రెడ్డి గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. బాపూజీ జయంతి కార్యక్రమంలో ఏఎంసీ కృష్ణ, ఏఎంఓహెచ్ డాక్టర్ కెఎస్ రవి, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొని నివాళి అర్పించారు.



## ఎంపి ఈటలలకు నవరాత్రి ఉత్సవాలకు ఆహ్వానం



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 2(నవభూమి ప్రతినిధి)**గాజులరామారం రావి నారాయణరెడ్డి నగర్ ప్రాంగణ దేవేందర్ నగర్ నరసింహ బస్తి చివర వీధి లో నవరాత్రి దుర్గ పూజ సందర్భంగా బిజెపి నాయకులు ఈరోజు మేడ్చల్ మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ నీ ,జిల్లా కన్వీనర్ మల్ రెడ్డి గాజుల రామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఆహ్వానం పత్రిక ఈరోజు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా మోర్చా ఉపాధ్యక్షులు లక్కోజి మురళీకృష్ణ జగదీష్ శ్రీ దుర్గా ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జోనల్ కార్యాలయంలో జాతిపిత జయంతి

### నివాళి అర్పించిన జడ్సీ ఉపేందర్ రెడ్డి



**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, అక్టోబర్ 2:** జాతిపిత మహాత్మా గాంధీ 155వ జయంతి వేడుకలు జిహెచ్ఎంసి శేరిలింగంపల్లి జోన్ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ కమీషనర్ ఆర్.ఉపేందర్ రెడ్డి బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. బాపూజీ జయంతి కార్యక్రమంలో శేరిలింగంపల్లి సర్కిల్-20 డిప్యూటీ కమీషనర్ పి.ముకుంద్ రెడ్డి, జోనల్ ఎస్ఈ కె.శంకర్, అర్బన్ బయోడైవర్సిటీ డిప్యూటీ డైరెక్టర్ అనిల్ కుమార్, ఏఎంసి శ్రావణ్ రెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మా గాంధీని యువత ఆదర్శంగా తీసుకోవాలి

### కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి బండి



**కూకట్‌పల్లి, అక్టోబర్ 02, (నవభూమి ప్రతినిధి) :** జాతిపిత మహాత్మా గాంధీ ని యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ 155 వ జయంతి సందర్భంగా బుధవారం కెపిహెచ్బి రోడ్ నెంబర్ 1 వద్ద మహాత్మా గాంధీ విగ్రహం వద్ద బండి రమేష్ , కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి లు పాల్గొని మహాత్మ గాంధీ జి విగ్రహానికి పూలమాలవేసి నివాళ్ళులర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఫణింద్ర కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాధు ప్రతాపరెడ్డి, డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, కృష్ణ రాజ్ పుత్, గంధం రాజు, అరవింద్ రెడ్డి, అక్బర్ మగ్గం బాయ్, పొన్నం రజిత, మారుతి, రేష్మ , సంధ్య, మనీ, స్వరూప గౌడ్, విజయలక్ష్మి, శ్రీధర్ చారి, పొడుగు అప్పారావు, రాజు ముదిరాజ్, శేషగిరి నాయుడు, శ్రీకాంత్ గుప్తా, సోను, శంకర్, సతీష్, మహిళా నాయకురాలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# మహాత్ముడి అడుగుజాడల్లో నడుచుకోవాలి

## ■శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ గాంధీ

**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, అక్టోబర్ 2:** మహాత్ముడి అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ 155వ జయంతి సందర్భంగా మియాపూర్ డివిజన్ పరిధిలోని మక్తాలో గల బాపూజీ విగ్రహం వద్ద ఘనంగా జయంతి వేడుకలు జరిపారు. చందానగర్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ పి.మోహన్ రెడ్డి, మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, అధికారులు సిబ్బంది స్థానిక నాయకులతో కలిసి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మహాత్ముడి విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు.

ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ఈ రోజును అహింస దినోత్సవంగా పిలుచుకుంటామని అహింస ఆయుధంగా, సత్యం, ధర్మం సైన్యంగా స్వాతంత్ర్య పోరాటానికి దిక్సూచి మహాత్ముడు అని కొనియాడారు.






జాతిపిత జీవనమే జాతికి సందేశం అని, మహాత్ముడి ఆశయాలను, ఆదర్శాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. పారిశుధ్య కార్మికులను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నీలం రవీందర్ ముదిరాజ్, ఏఎంఓహెచ్ డాక్టర్ కెఎస్ రవి, ఎస్ఆర్పీలు తిప్పర్తి మహేష్, కనకరాజు, సీనియర్ నాయకులు మద్రాపు గంగాధర్ రావు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్‌లో నివసించే ఏ రాష్ట్రాల వారు ఎవరైనా నా కుటుంబ సభ్యులే: ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్-నవభూమి:** ఐడిపిఎల్ వైఎంఎస్ ఫంక్షన్ హాల్ లో చింతల్ మలయాళీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 11వ వార్షికోత్సవ మలయాళీ కుటుంబ సభ్యుల గెట్ టు గెదర్ కార్యక్ర మానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ లో నివసించే ఇతర రాష్ట్రాల ప్రజలంతా నా కుటుంబ సభ్యులేనని వారికి నా మద్దతు ఎప్పుడు ఉంటుందన్నారు. ప్రాంతాలకు అతీతంగా 2023 ఎన్నికల్లో నాకు సంపూర్ణ మద్దతు తెలిపి అఖండ విజయాన్ని అందించిన మీకందరికీ కృతజ్ఞతలుతెలియ జేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో చింతల్ మలయాళీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు తంగేచన్, జనరల్ సెక్రెటరీ పురుషన్, ఉపాధ్యక్షులు శశిధరన్, మలబార్ గోల్డ్ ఎండి జిజెశ్, ఇంక్రెడిబుల్ ఇండియా రియాల్టర్ విక్రం పిల్లై, రాధాకృష్ణన్, కురుషన్, పిల్లాయి, సంఘర్షణ్, మలయాళీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.









## జనసంద్రంగా మన్సూరాబాద్ పెద్ద చెరువు ప్రాంగణంలో ఆడపడుచుల బతుకమ్మ ఆటలు

**ఎల్బీనగర్-నవభూమి ప్రతినిధి:**మన్సూరాబాద్ పెద్ద చెరువు ప్రాంగణంలో తెలంగాణ సాంప్రదాయం ఎంగిలిపువ్వు బతుకమ్మ నేపథ్యంలో జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి స్వంత వ్యయంతో ఆడపడుచులకు బతుకమ్మ ఏర్పాట్లలో భాగంగా జనసంద్రంగా మారిన దృశ్యాలు కనువిందు చేశాయి.

## పారిశుద్ధ్యం కార్మికులను,ఎస్‌జీ కార్మికులను సన్మానించిన డిప్యూటి కమిషనర్ నర్సింహ



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 2:(నవభూమి ప్రతినిధి):** గాంధీ జయంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో పారిశుద్ధ్యం కార్మికుల కు, ఎస్ ఎస్ మహిళా సభ్యులను కుత్బుల్లాపూర్ డిప్యూటీ కమీషనర్ నర్సింహ్మా సన్మానించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ పాల్గొన్నారు.

## ఎంగిలిపులా బతుకమ్మ సంబరాలు

### ఎల్బినగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

**వనస్థలిపురం నవభూమి ప్రతినిధి** :దసరా నవరాత్రుల్లో భాగంగా ఎంగిలిపులా బతుకమ్మ సంబరాల్లో భాగంగా ఎల్బినగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మాజీ కార్పొరేటర్ పద్మ నాయక్ చే కలిసి హస్తినపురం డివిజన్ పరిధిలోని డిఆర్డిఎల్ కాలనీవాసుల బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు.ఇట్టి కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సత్యంచారి,ఉదయ్ తదితరులు పాల్గొన్నారు





# హెచ్ఎంటి మాజీ ఉద్యోగుల అపూర్వ కలయిక







**కుత్బుల్లాపూర్-నవభూమి:** బేగంపేట పాత విమానాశ్రయం సమీపంలోని రమదా మనోహర్ హొటల్ కు చెందిన "ఫామిలీ వరల్డ్" బిల్డింగ్ లో 2024 అక్టోబర్, 2వ తేదీ, ఉదయం 10.30 గంటల నుంచి మద్యాహ్నం 3 గంటల వరకు నిర్వహించిన హెచ్.ఎం.టి. మాజీ ఉద్యోగుల సంఘం నిర్వహించిన 7వ సమ్మేళనంలో దాదాపు మూడు వందల మందికి పైగా మాజీ ఉద్యోగులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. దాదాపు ఆరు దశాబ్దాల క్రితం హైదరాబాద్ లో ప్రారంభమైన హెచ్.ఎం.టి.కి చెందిన వివిధ విభాగాల్లో పనిచేసిన అనేక వేల మంది ఉద్యోగులు పదవీ విరమణ అనంతరం కూడా హెచ్.ఎం.టి. లో గడించిన అనుభవంతో అనేక సంస్థల్లో ఎన్నో ఉన్నతమైన పదవుల్లో తమ సేవలందిస్తున్నారు. అటువంటి మాతృ సంస్థతో తమకున్న అనుబంధాన్నీ, అనుభవాల నూ మరొకసారినెమరువేసుకున్నారు. సీనియర్ సభ్యులు మ్యాడారం మురళి గణపతి ప్రార్ధన తో సభా కార్యక్రమం ప్రారంభమయ్యింది. గత ఏడాది కాలంలో తమను విడిచి అనంత లోకాలకు పయనమైన తమ సహోద్యోగులు, మిత్రులను ఒకసారి స్మరించుకుని వారికి హృదయ పూర్వక శ్రద్ధాంజలి ఘటించారు. ఈసందర్భంగా దివంగత మిత్రుల చిత్ర పటాల ముందు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సి.హెచ్. వెంకటరావు, ఇతర అతిధులు అఖండ జ్యోతి వెలిగించి నివాళి అర్పించారు. సభ్యులందరూ పుష్పాంజలి ఘటించి, రెండు నిముషాలు మౌనం పాటించారు. అసోసియేషన్ ప్రస్తుత అధ్యక్షులు శ్రీ జి.వి. నరసింహమూర్తి ముఖ్య అతిధులకు, సభ్యులకు స్వాగతం పలికారు. జంట నగరాలు, దేశంలోని వివిధ ప్రాంతాలతో పాటు, విదేశాల్లో స్థిరపడిన హెచ్.ఎం.టి. మాజీ ఉద్యోగులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని దాదాపు మూడు వందల మందికి పైగా ఈ ఏడాది సమావేశానికి హాజరై నట్లు ఆయన చెప్పారు. ఉద్యోగుల కుటుంబ సభ్యుల తో పాటు, ఉద్యోగినులు కూడా ఈ సారి పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అందరూ ఒక చోట కలుసుకుని, గత స్మృతులను నెమరువేసుకుం టూ ఒకరి యోగ క్షేమాలు ఒకరు తెలుసుకుంటూ, ఆనందాలను పంచుకుంటూ కాలక్షేపం చెయ్యడం కోసమే ఈ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసినట్లు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎన్.వి.మహేశ్ చెప్పారు. 2016 నుంచి ప్రతీ ఏటా అక్టోబర్ రెండవ తేదీన క్రమం తప్పకుండా సమావేశమౌతున్నారు. ఐతే, కరోనా పరిస్థితుల ప్రభావం వల్ల 2020, 2021 సంవత్సరాల్లో కలుసుకోలేక పోయినప్పటికీ, గత రెండేళ్ళు రెట్టింపు ఉత్సాహంతో 5వ, 6వ సమావేశాలు నిర్వహించుకోగా, ఈ ఏడాది మరింత ఉత్సాహంతో కలుసుకున్నట్లు కార్యవర్గ సభ్యులు రమేష్ చందర్ చెప్పారు. ఈ ఏడాది వార్షిక సమావేశానికి ముఖ్యంగా రెండు ప్రత్యేక తలు ఉన్నాయని ముఖ్య సమన్వయ కర్త పోణంగి బాల భాస్కర్ చెబుతూ, మాజీ ఉద్యోగుల అసోసియేషన్ ఆహ్వానాన్ని మన్నించి, అభిమానం తో మాజీ ఛైర్మన్ మానేజింగ్ డైరెక్టర్ ఎన్.రామా నుజ దంపతులు ఈ నాటి కార్యక్రమంలో పాల్గొనడం ఒక ప్రత్యేకత కాగా, బాలానగర్ లోని డైనమిక్ టూల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ కు మానేజింగ్ డైరెక్టర్ గా కంటే హెచ్.ఎం.టి. మాజీ ఉద్యోగిగా చెప్పుకోవడ మే గర్వకారణంగా భావించే జి.ఆర్.సూర్య రాజ్ ఈ రోజు తోటి సహోద్యోగులందరికీ గోడ గడియారాలు బహూకరించడం మరొక ప్రత్యేకత అని పేర్కొన్నారు. సభ్యులందరి తరపున వారిక ి కృతజ్ఞతలుతెలియజేశారు.

మాజీ హెచ్.ఎం.టి.ఉద్యోగి, ప్రస్తుతం బాలానగర్ లోని డైనమిక్ టూల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ కు మానేజింగ్ డైరెక్టర్ గా వ్యవహరిస్తున్న జి.ఆర్. సూర్య రాజ్ తాను సభ్యులందరికీ బహూకరించడానికి తెచ్చిన గోడ గడియారాలలో మొదటి గడియారాన్ని, హెచ్.ఎం.టి. మాజీ ఛైర్మన్, మానేజింగ్ డైరెక్టర్ ఎన్.రామానుజ గారికీ అందజేశారు. ఆతర్వాత అసోసియేషన్ వ్యవస్థాపకులు సి.హెచ్.వెంకట్రావు, ప్రస్తుత అద్యక్షులు జి.వి.నరసింహ మూర్తి, కార్యదర్శి ఎన్.వి.మహేష్ తదితర కార్యవర్గ సభ్యులకు కూడా అందజేశారు. అనంతరం కార్యవర్గ సభ్యులు అందరూ కలిసి అతిధులను సత్కరించారు. కోశాధికారి సి. హెచ్. నాగలింగం వార్షిక ఆర్థిక నివేదిక సమర్పించగా, సీనియర్ సభ్యుడు గురుబచ్చన్ సింగ్ వందన సమర్పణ చేశారు. కార్యవర్గ సభ్యులు జి.వి.సూర్యనారాయణ, సి.హెచ్.అప్పారావు, అనంత రాములు సభ్యులందరికీ గోడ గడియారాలను అందజేశారు. మహిళా సభ్యులకు రామలక్ష్మి, కనక మహాలక్ష్మి ప్రత్యక బహుమతులను అందజేశారు. చివరిగా మిత్రులందరూ మరో సీనియర్ సభ్యుడు సి.హెచ్.మోహన్ రావు నిర్వహణ లో గ్రూప్ ఫోటోలు తీసుకున్నారు. కబుర్లు చెప్పుకుంటూ భోజనాలు చేసి ఒకరికొకరు క్షేమసమాచారాలు తెలియజేసుకుని, వచ్చే ఏడాది దశాబ్ది ఉత్సవాలకు మళ్ళీ కలుసుకుందామని చెప్పుకుని మిత్రులందరు ఒకరికొకరు సెలవు తీసుకున్నారు.

# అధికారంలో ఉన్నప్పుడు ఒకలాగా, అధికారం లేనప్పుడు మరొక లాగా వ్యవహరిస్తున్నారు

### ■ కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

**కూకట్‌పల్లి, అక్టోబర్ 02, (నవభూమి ప్రతినిధి)** : అధికారంలో ఉన్నప్పుడు ఒకలాగా ప్రతి పక్షంలో మరొక లాగ కెసిఆర్, కేటీఆర్ లు వ్యవహరిస్తున్నారని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే కబ్జాలో ఉన్నాయని వాటన్నిటిని కూల్చివేయాలని ఆయనే అప్పట్లో ఆదేశాలు ఇచ్చారన్నారు. నేడు అధికారం పోవడంతో నాలుక మడత వేసి వంకరగా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా వారు తమ తీరును మార్చుకోవాలన్నారు. హైడ్రా చట్టం తన పని తాను చేసుకుపోతుందని, పేదల ఇళ్ల జోలికి ఎప్పుడు వెళ్లలేదని..ధనవంతులు, బిల్డర్లు, చెరువులు నాళాలు కబ్జా చేసి హోర్దిక లబ్ది పొందుతున్న వాటిని మాత్రమే కూల్చివేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. చెరువులు నాళాలు కబ్జా కావటానికి కారణం టిఆర్ఎస్ ప్రభుత్వమే కారణమన్నారు. పదేళ్లు కళ్ళు మూసుకుని విచ్చలవిడిగా అనుమతులు ఇచ్చి, ఇప్పుడు గగ్గోలు పెడుతున్నారని విరుచుకుపడ్డారు ఇప్పుడైనా కళ్ళు తెరిచి స్థానిక ప్రజాప్రతినిధి, నుండి కేసీఆర్ కేటీఆర్ లు కళ్ళు తెరిచి నిజాలు మాట్లాడాలని హితవు పలికారు. అధికారం పోయేసరికి ఏం మాట్లాడుతున్నారో వాళ్లకే తెలియని పరిస్థితిలో ఉన్నారన్నారు. పదేళ్లపాటు మున్సిపల్ మంత్రిగా ఉన్న కేటీఆర్ చేసిన నిర్వాకం కారణంగానే చిన్నపాటి వర్షాలకే నగరం అంతా మునిగిపోయే పరిస్థితి దాపురించిందన్నారు. ఈ పరిస్థితిని చక్కదిద్దడానికి సహజ వనరులను కాపాడేందుకు సీఎం రేవంత్ రెడ్డి హైడ్రా చట్టం తెచ్చారన్నారు. దీనికి మరింత పదును పెట్టి చట్టబద్ధత కల్పించారన్నారు. భవిష్యత్తులో హైడ్రా తన పని తాను చేసుకు పోతుందన్నారు. హైడ్రా



వల్ల నివాసం ఉంటున్న పేద ప్రజలకు ఎలాంటి నష్టం జరగదని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అన్ని సౌకర్యాలతో అందజేయడం జరుగుతుందన్నారు. కేవలం తమ రాజకీయ అవసరాల కోసం హైడ్రా ను విమర్శించడం తగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సేరి సతీష్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, ప్రవీణ్, వ్యవసాయ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, గంధం రాజు, ప్రతాప్ రెడ్డి అరవింద్ రెడ్డి పాల్గొన్నారు

## తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ వేడుకలు : ఎమ్మెల్యే కెపి వివేకానంద్






**కుత్బుల్లాపూర్తె, అక్టోబర్ 2:(నవభూమి ప్రతినిధి)** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా ఆడపడుచులు ఆటలాడుతూ అత్యంత వైభవంగా నిర్వహించే బతుకమ్మ పండుగ నిజాంపేట్ లోని మధురానగర్, శ్రీనివాస్ నగర్, బండారి లే ఔట్ ప్రాంతాలలో మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మతో ఘనంగా ప్రారంభమైంది. ఈ వేడుకలకు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై వేడుకలను లాంచనంగా ప్రారంభించారు. మధురంగా బతుకమ్మ వేడుకలు..నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ మధురా నగర్ నందు బి"మిహిరియా ఉమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్"బి ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై బతుకమ్మ ఘాట్ లను ప్రారంభిస్తూ మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. లిమిహిరియా ఉమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ధనలక్ష్మి, వసంత, గాయత్రి, సుజాత రాణి, ప్రభ, నాగలక్ష్మీ, ఉమా....శ్రీనివాస్ నగర్ లో..నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి శ్రీనివాస్ నగర్ నందు బి"స్ఫూర్తి మహిళా గ్రూప్"బి ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో భాగంగా నూతనంగా ఏర్పాటుచేసిన బతుకమ్మ ఘాటును ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రకృతిని ఆరాధిస్తూ తెలంగాణ ఆడపడుచులను చల్లంగా చూడమంటు ఆడపడుచులు మొక్కుకుంటూ అత్యంత వైభవంగా నిర్వహించే పండుగ బతుకమ్మ అని అన్నారు. ఈ వేడుకల్లో స్ఫూర్తి ఉమెన్స్ గ్రూప్ : అధ్యక్షురాలు కొడారి రమాదేవి, ఉమాదేవి, శివకుమారి, గీత, పల్లవి, రమాదేవి, మంజుల, యశస్విని, రాజేశ్వరి, చందు, లక్ష్మి, భాగ్యశ్రీ...ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్లు ప్రణయ ధన్ రాజ్ యాదవ్, రాఘువేంద్ర రావు, బాలాజీ నాయక్, విష్ణువర్ధన్, బొర్రా దేవి చందు ముదిరాజ్, కో-ఆప్షన్ సభ్యులు ఏనుగు అభిషేక్ రెడ్డి, చంద్రగిరి జ్యోతి సతీష్, సీనియర్ నాయకులు సతీష్, విష్ణు, రాంబాబు, మద్దయ్య, రామలక్ష్మా రెడ్డి, రమేష్, శంకర్, సాంబ శివారెడ్డి, స్వామి, దశరథ్, ముత్యాలు ు పాల్గొన్నారు.

## వివేకానంద విద్యామందిర్ హైస్కూల్‌లో సద్దుల బతుకమ్మ

**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ :(నవభూమి ప్రతినిధి),** నియోజక వర్గం130 డివిజన్ సుభాష్ నగర్ పరిధిలోని వివేకానంద విద్యా మందిర్ హై స్కూల్లో సద్దుల బతుకమ్మ రావణసూరిని దహన కార్యక్రమం ఘనంగా జరిపారు.విద్యార్థులు సొంతంగా వివిధ రకాల పూలతో బతుకమ్మలను అలంకరించి తయారు చేసుకొని పాఠశాలకు తీసుకొచ్చి బతుకమ్మ ఉయ్యాల పాటలతో నృత్యాలతు ఆడుతూ సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఇందులో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండవ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సద్దుల బతుకమ్మ పండుగ యొక్క విశిష్టతను నవరాత్రుల యొక్క గొప్పతనాన్ని విషయకరించి విద్యార్థులకు తెలియజేశారు. ఆ తర్వాత చెడు పైన మంచిని గెలిపించుట కొరకు రావణసూరిని దహన కార్యక్రమం చేసారు . దసరా పండుగ అందరి జీవితాల్లో వెలుగు నింపాలని దుర్గ మాత ఆశీస్సులు అందరి పైన ఉండాలని వేడుకున్నారు. ఇందులో భాగంగా పాఠశాల కరెస్పాండెంట్ ఎం. సునీత, వైస్ ప్రిన్సిపాల్ లత, ఫ్లోర్ ఇన్చార్జ్ పల్లవి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.




# తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ వేడుకలు : ప్రణయ ధనరాజ్ యాదవ్










**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ 2:( నవభూమి ప్రతినిధి)** తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా ఆడపడుచులు ఆటలాడుతూ అత్యంత వైభవంగా నిర్వహించే బతుకమ్మ పండుగ నిజాంపేట్‌లోని రాజీవ్ గృహకల్ప, 191 ఎన్టీఆర్ నగర్ ప్రాంతాలలో మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మతో ఘనంగా ప్రారంభమైంది. ఈ వేడుకలకు కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై వేడుకలను లాంచనంగా ప్రారంభించారు. రాజీవ్ గృహకల్ప బతుకమ్మ వేడుకలు. నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ రాజీవ్ గృహకల్ప తెలుగు తల్లి విగ్రహం వద్ద బి"రాజీవ్ గృహకల్ప బతుకమ్మ టీమ్ అసోసియేషన్"బి ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై తెలుగు తల్లి విగ్రహానికి పూలమాల వేసి, బతుకమ్మ ఘాట్ లను ప్రారంభిస్తూ మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. రాజీవ్ గృహకల్ప టీమ్ అసోసియేషన్ సరస్వతి, మంజుల, సుకన్య, వెంకటమ్మ,మనీ,నవనీత, అన్నపూర్ణ,స్వరూప, సత్తమ్మ.

**191ఎన్టీఆర్ నగర్‌లో..**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 191 ఎన్టీఆర్ నగర్ గ్రౌండ్ నందు బి"191 ఎన్టీఆర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ "బి ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో భాగంగా నూతనంగా ఏర్పాటుచేసిన బతుకమ్మ ఘాటును కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రకృతిని ఆరాధిస్తూ తెలంగాణ ఆడపడుచులను చల్లంగా చూడమంటు ఆడపడుచులు మొక్కుకుంటూ అత్యంత వైభవంగా నిర్వహించే పండుగ బతుకమ్మ అని అన్నారు. ఈ వేడుకల్లో 191 ఎన్టీఆర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షురాలు శోభారాణి, అనూష, స్వప్న, స్వాతి, పగడాల లక్ష్మి,గాయత్రి, సరోజ,లలిత, వినోద తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి కరుణాకటాక్షాలతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి

## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 2:( నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బండారి లేఔట్ నందు గల శ్రీ కనకాల కట్ట మైసమ్మ దేవాలయం వార్షికోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ వాతావరణ మార్పుల కారణంగా ఇంట్లోని పిల్లలు, పెద్దలు రోగాల బారిన పడకుండా కాపాడు తల్లి అంటూ అమ్మవారిని కొలుస్తారన్నారు. అనంతరం కార్పొరేటర్ జ్యోతి నరసింహారెడ్డి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్‌ని జ్ఞాపిక అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్లు బొర్రా దేవి చందు ముదిరాజ్, జ్యోతి నరసింహ రెడ్డి, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు నరసింహ రాజు, బండారి లేఔట్ అధ్యక్షులు నరసింహారెడ్డి, కో ఆప్షన్ సభ్యులు ఏనుగు అభిషేక్ రెడ్డి, చంద్రగిరి జ్యోతి సతీష్, సీనియర్ నాయకులు సాంబశివారెడ్డి, స్వామి, దశరథ్, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు..










# దేశ చరిత్రలో మహెూన్నత వ్యక్తులు మహాత్మా గాంధీజీ

## మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 2:( నవభూమి ప్రతినిధి)** దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లో ఈరోజు జాతీపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్యాగ్రమాణి ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి కోట్లాదిమంది భారతీయులకు స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు అందించిన వ్యక్తి ఆ మహానీయులు గాంధీజీ అని గుర్తు చేశారు..ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, మహేందర్ యాదవ్, పాక్స్ డైరెక్టర్ ఆర్కల జీతయ్య, సీనియర్ నాయకులు పోలీస్ గోవింద్ రెడ్డి, సంగొల్ల రమేష్, నిరుడి గణేష్, ఉట్ల శ్రీహరి, క్యాసరం వేరేష్, నాగారం జితయ్య, సంగోల్ల హనుమంత్, శ్రీశైలం యాదవ్, మల్లేష్, కిషన్, వినోద్, దుర్గరాజు, దశరథ్, స్వామి, అర్కాల ఆకాశ్, ఆర్కాల వెంకటేష్, రాజేష్, రాజు, సతీష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# జాతిపిత మహాత్మా గాంధీని ఆదర్శంగా తీసుకోవాలి

## కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు





**కూకట్‌పల్లి, అక్టోబర్ 02 , (నవభూమి ప్రతినిధి)** :జాతిపిత మహాత్మ గాంధీ నీ ఆదర్శంగా తీసుకొని దేశాన్ని ఉన్నతంగా తీర్చి దిద్దుకోవాలని వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు అన్నారు. బుధవారం గాంధీ జయంతి సందర్భంగా ఎల్లమ్మ బండ రోడ్డు, సీనియర్ సిటిజన్స్ కార్యాలయం పటేల్ కుంట పార్క్ నందు మహాత్మ గాంధీ జయంతి వేడుకలలో కార్పొరేటర్ పాల్గొన్నారు. స్థానిక నాయకులు, సీనియర్ సిటిజన్స్ తో కలిసి మహాత్మ గాంధీ కి ఆమె నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల భద్రయ్య, ఎర్రబెల్లి సతీష్ రావు, జగదీష్ గౌడ్, వేముల ఆంజనేయులు, మధు, పర్వతాల సతీష్ కుమార్, రవీందర్ రావు, మల్లయ్య, కొండలరావు, ప్రవీణ్, విద్యాసాగర్, కిరణ్, రవి,.రమణారెడ్డి, రాములు గౌడ్, సాయి గౌడ్, బాబు, కటకే రవి, రాజశేఖర్, రమేష్, మధు,%అ%జనార్ధన్ రావు, ఆర్ నాగేశ్వరరావు, నర్సింహా, శ్రీనివాస్, అనిల్, మల్లేష్, మాధవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ జయంతి వేడుకల్లో జనసేన నేత ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్



**కూకట్‌పల్లి, అక్టోబర్ 02 , (నవభూమి ప్రతినిధి) :** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భముగా కేపీహెచ్ బీ కాలనీ 5వ ఫేస్ జనసేన పార్టీ ఆఫీస్ వద్ద, కెపిహెచ్బి కాలనీ రోడ్ నెంబర్ ఒకటి, గాంధీ విగ్రహం వద్ద కూకట్ పల్లి జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ నేతృత్వంలో జనసైనికులు గాంధీ విగ్రహనికి, చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యనిర్వాహక జనరల్ సెక్రటరీ మండల దయాకర్, కూకట్ పల్లి జనసేన పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్లు కొల్లా శంకర్, గడ్డం కిషోర్ నాగరాజ్, డివిజన్ ప్రెసిడెంట్ కలిగినీడి ప్రసాద్, దాసరి వెంకట్ ,అడబాల షణ్ముఖ్, పోలే బోయిని శ్రీనివాస్, పులగం సుబ్బు, నరేష్, సూర్య, క్రాంతి, గోపికృష్ణ, చలపతి, సిద్దు పాల్గొన్నారు.

# భౌరంపేట్‌లో బాలునిపై కుక్కదాడి

**(1వపేజీ తరువాయి)**టీకా వేయించడం జరుగుతుందని వివరించారు, అదేవిధంగా దుండిగల్ మున్సిపల్ పరిధిలో, వీధి కుక్కలు ఎక్కడన్నా వెంటనే మా మున్సిపల్ నెంబర్ కు 9542715377, 9030095839, ఫోన్ చేసి సమాచారం ఇచ్చిన ఎడల వెంటనే వాటిని తీసుకెళ్లి బ్లూ క్రాస్ సొసైటీ కి అప్పగించడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు, అదేవిధంగా కుక్క కరిచిన బాబుని మున్సిపల్ కమిషనర్ పరామర్శించడం జరిగింది, కుక్కలు ఆహారము మంచినీరు అందని యెడల వింతగా ప్రవర్తిస్తాయని, జంతు ప్రేమికులు ఎవరైనా వాటికి ఆహారం అందించాలంటే జనసంచారం లేని ప్రదేశంలో ముఖ్యంగా చిన్నపిల్లలు తిరగని ప్లేసులలో వాటికి ఆహారము మంచినీళ్లు ఇవ్వాలని సూచించారు, ప్రస్తుతము అన్ని స్కూళ్లలో పిల్లలకు వీధి కుక్కల పైన అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు,

# ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్న మెడికల్ ఆఫీసర్లపై చర్యలు తీసుకోవాలి : బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్

## ■ పీహెచ్సీ పరిసరాలను శుభ్రం చేసిన బీజేపీ నాయకులు

**కూకట్‌పల్లి, అక్టోబర్ 02, (నవభూమి ప్రతినిధి) :** ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్న మెడికల్ ఆఫీసర్ల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ అన్నారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా పరిసరాల పరిశుభ్రత కోసం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపుమేరకు స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపట్టారు. అందులో భాగంగా ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ వాటర్ ట్యాంక్ ప్రక్కన గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డివిజన్ అధ్యక్షులు కమలాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ బిజెపి రాష్ట్ర నాయకులు కేశవరావు, రామరాజు జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బందితో కలిసి పరిసరాలను పరిశుభ్రం చేశారు. ప్రైమరీ హెల్త్ సెంటర్ కు సంబంధించిన మెడికల్ ఆఫీసర్ తో అపరిశుభ్రతమైన పరిసరాల గురించి, వేల రూపాయలు విలువ చేసే మందులు (టాబ్లెట్స్ )విచ్చలవిడిగా పడేసిన విధానంపై, ప్రజలకు అందించే వైద్య సేవలపై ఫోన్ లో కుమార్ యాదవ్ మాట్లాడడం జరిగింది. వీళ్లకు కార్పొరేటర్లు, ఎమ్మెల్యేల మద్దతు ఉంటుందన్న ధీమా ఎక్కువైపోయి విచ్చలవిడితనాన్ని ప్రదర్శిస్తూ, అనారోగ్యానికి గురవుతున్న ప్రజల్ని పట్టించుకోకపోవడం అలవాటుగా మారిందని విమర్శించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయకుండా మెరుగైన వైద్య సేవలను ప్రజలకు అందించాలని కోరారు. మెడికల్ ఆఫీసర్, ఆస్పత్రి సిబ్బంది, ప్రజా ప్రతినిధులు ప్రజల ఆరోగ్యాలను పట్టించుకోకపోవ దం దుర్మార్గమన్నారు. కార్పొరేటర్ కేవలం మాటలకు తప్ప, చేతలకు లేదని అని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తిరునగరి శ్రీనివాస్, రమేష్, మధుసూదన్ రెడ్డి, సురేష్, రేవంత్ పాల్గొన్నారు.





# గణపతి సచ్చిదానంద ఆశ్రమంలో దత్త మండం ప్రారంభం

















**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ ( నవభూమి ప్రతినిధి)** గణపతి సచ్చిదానంద స్వామిజీ ఆశ్రమంలో శ్రీగణపతి దత్త మండపం ప్రారంభోత్సవం సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి రంగారెడ్డి జిల్లా ఇంఛార్జ్ మంత్రి శ్రీధర్ బాబు ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 27న మాదిగల ఆలాయి..బలాయి రాష్ట్ర అధ్యక్షుడు ముత్యపాక నర్సింగరావు రాక

**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 2:( నవభూమి ప్రతినిధి)** ఈనేల 27, సాయంత్రం 4:00 గంటలకు విఐపి ఫంక్షన్ హాల్ సూరారంలో జరగబోయే మాదిగల అలై బలై కార్యక్రమానికి మహా రాష్ట్ర అధ్యక్షులు ముత్యపాగ నర్సింగ్ రావు ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం గారితో పోస్టర్ ఆవిష్కరణ చేయించి అన్నగారిని ఆహ్వానించడం జరిగింద.ఈ కార్యక్రమానికి మేడ్చల్ జిల్లా ఇన్చార్జి దండు వినోద్ కుమార్ పాల్గొనడం జరిగింది.



# ఘనంగా బతుకమ్మ సంబరాలు

**ఎల్బీనగర్– నవ భూమి ప్రతినిధి:** మహా గాయత్రి కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాల నిర్వహణ కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ మన తెలంగాణ ప్రాంత విశిష్ట సాంప్రదాయాల గురించి తెలిపేది ఈ పండుగ సాధారణంగా దేవుని పూజ కోసం పూలను వినియోగిస్తాం కానీ ఆ పూలనే దైవంగా పూజించే విశిష్టమైన పండుగ బతుకమ్మ వ్యక్తిగతంగా ప్రకృతితో సాన్నిహిత్యం పెంచుకునే వీలున్న ఆధ్యాత్మిక ఉత్సవం తొమ్మిది రోజులపాటు తొమ్మిది రకాల ఫలహారాలతో జరపడం అనేది అద్భుతం మహిళలంతా ఉత్సాహంతో ఆటలు పాటలతో మైదానంలో ఆడుకోవడం పండుగ విశిష్టత బతుకమ్మను నీటిలో వదిలి రావడం ఈ విధంగా 9 రోజులు జరుపుకునే అతి పెద్ద పండుగ తెలంగాణలో ప్రాముఖ్యతను చాటుకున్నది ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు రంగారెడ్డి అధ్యక్షులు దేవ్ సింగ్ ప్రధాన కార్యదర్శి మాలిగా లింగం కురుమ కోశాధికారి మధు ఉపాధ్యక్షులు చుక్కారెడ్డి చిలకోటయ్య శ్రీనివాస్ యాదవ్ నారాయణ రఘునాథ్ ప్రసాద్ నాగేశ్వర్ రమేష్ వెంకటేష్ వేణుగోపాల్ రెడ్డి కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

